# ప్రజాస్వరం

PRAJASWARAM

తెలుగు దినపత్రిక

MHR TV

మెదక్ సంపుటి: 19 సంచిక : 30 బుధవారం 01, అక్టోబర్ 2025 పేజీలు: 08 వెల: రూ.1

Circulated By: Hyderabad-Medak-Sangareddy-Nalgonda-Warangal-Nizamada-Vijayawada-Guntur-Vizag Adilabad Kurnool | www.prajaswaramdaily.com




## పాకిస్థాన్‌కు మోడీ అంటే భయమా?

ఎందుకు ఆయనను శత్రువులా చూస్తోంది?

భారత్ తో పూర్తిగా తగ్గిపోయిన దౌత్య సంబంధాలు


అంతర్జాతీయంగా ఏకాకిగా మారిన పొరుగుదేశం

హైదరాబాద్, ప్రజాస్వరం

ప్రధాని నరేంద్రమోడీకి ఈ రోజులో 75 ఏళ్లు నిండాయి. రష్యా, ఇటలీ, ఆస్ట్రేలియా, అమెరికా, న్యూజిలాండ్, ఇజ్రాయిల్ దేశాధినేతలు తమ శుభాకాంక్షలను స్వయంగా మోడీకి తెలియజేశారు. అయితే, ప్రధాని మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్క దేశం మాత్రం, మోడీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం అధికారం నుంచి దిగిపోవాలని చూస్తోంది. ఆ దేశం మరేదో కాదు, మన పొరుగుదేశం పాకిస్తాన్. మోడీని పాకిస్తాన్ ఒక ''దుర్వార్త''గానే చూస్తోంది. ఆ దేశానికి చెందిన సెలబ్రిటీలు కూడా మోడీ ఉన్నంత కాలం, భారత్‌తో ఇలాగే ఉంటుందని పలు టీవీ డిబేట్లలో పేర్కొనడం గమనార్హం. పాకిస్తాన్‌తో సంబంధాలు మోడీకి ముందు, మోడీకి తర్వాత అన్నట్లుగా మారాయి. గతంలో పాకిస్తాన్ ఎన్ని ఉగ్రవాద దాడులు చేసినా కాంగ్రెస్ ప్రభుత్వాలు కానీ, అటల్ బిహారీ వాజ్‌పేయి ప్రభుత్వం కానీ దౌత్య సంబంధాలను పూర్తిస్థాయిలో తగ్గించుకునే ప్రయత్నం చేయలేదు. పాకిస్తాన్ పట్ల విదేశాంగ విధానంలో ఎలాంటి మార్పులు చేయలేదు. పాకిస్తాన్‌లో పౌర ప్రభుత్వం ఉన్నా, సైనిక ప్రభుత్వం ఉన్నా దౌత్య సంబంధాలు బాగానే ఉన్నాయి. కొన్ని సార్లు బ్యాక్‌ఛానెల్ దౌత్యం ద్వారా రెండు దేశాలు సంబంధాలు నెరిపాయి.2014లో మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత, స్వయంగా అప్పటి పాక్ ప్రధాని నవాజ్ షరీఫ్ ఇంట్లో శుభకార్యం ఉంటే లాహోర్ వెళ్లాడు. పాక్‌కి స్నేహ హస్తం చాచారు. కానీ, యథావిధిగా పాకిస్తాన్ తన బుద్ధి చూపిస్తూనే ఉంది. పఠాన్ కోట్, ఉరీ, పుల్వామా, పహల్గామ్ ఇలా ఉగ్రవాద దాడులకు పాల్పడుతూనే ఉంది. ఇన్నాళ్లు పాకిస్తాన్‌కు ఓ ధీమా ఉండేది. భారత్‌పై దాడి చేస్తే, పాకిస్తాన్‌ను నిందించడం, ఆ తర్వాత ఎలాంటి

..మిగతా 2లో

## సర్పంచ్ ఎన్నికలు జరగవు



### బీసీ రిజర్వేషన్ల అంశం కోర్టులో పెండింగ్‌లో ఉంది

అభ్యర్థులు డబ్బులు ఖర్చు చేసుకోకండి

సర్కార్ సరైన పద్దతిలో ముందుకు వెళ్లడం లేదు

బీసీ రిజర్వేషన్లకు ఏ పార్టీ వ్యతిరేకం కాదు

ఎంపీ ఈటల రాజేందర్ కీలక కామెంట్స్

తెలంగాణ బ్యూరో, ప్రజాస్వరం :

తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలకు నగారా మోగిన సంగతి తెలిసిందే. రాష్ట్రంలోని గ్రామీణ స్థానిక సంస్థలకు ఎన్నికల షెడ్యూల్‌ను రాష్ట్ర ఎన్నికల కమిషన్ సోమవారం విడుదల చేసింది. తొలుత రెండు విడతల్లో ఎంపీటీసీ, జెడ్పీటీసీ స్థానాలకు, ఆ తర్వాత మూడు విడతల్లో గ్రామ పంచాయతీలకు (సర్పంచ్, వార్డు సభ్యులు) ఎన్నికలు నిర్వహిస్తామని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని తెలిపారు. అయితే ఈ ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు వీలుగా రాష్ట్ర ప్రభుత్వం జీవో జారీ చేసింది. అయితే ఈ జీవోను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై విచారణ హైకోర్టులో పెండింగ్‌లో ఉన్న సంగతి తెలిసిందే. అయితే ఈ క్రమంలోనే బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఓ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈటల రాజేందర్ మాట్లాడుతూ... సర్పంచ్, ఎంపీటీసీ ఎన్నికలకు నోటిఫికేషన్

..మిగతా 3లో

## కళ్ల ముందు దేశమే కనిపించింది



పాకిస్థాన్ ప్లేయర్స్ చాలా ఒత్తిడికి గురిచేశారు

చాలా ఒత్తిడిలోనే బ్యాటింగ్ చేశా..

అందరం కలిసి టీమిండియా గెలుపు కోసం కృషి చేశాం

యూఏఈ నుంచి హైదరాబాద్ చేరుకున్న ఇండియన్ క్రికెటర్

లింగంపల్లిలోని లేగల గ్రౌండ్‌కు తిలక్ వర్మ

తెలంగాణ బ్యూరో, ప్రజాస్వరం :

జట్టు సభ్యులం అందరం కలిసి టీమిండియా గెలుపు కోసం కృషి చేశాం అని ఆసియా కప్ 2025 ఫైనల్ హీరో, తెలుగు ఆటగాడు తిలక్ వర్మ తెలిపాడు. ఫైనల్ మ్యాచ్‌లో పాకిస్థాన్‌పై మన దేశాన్ని గెలిపించాలనే లక్ష్యంతోనే ఆడానని చెప్పాడు. ఆసియా కప్ ఫైనల్‌లో చాలా ఒత్తిడిలోనే తాను బ్యాటింగ్ చేశానన్నాడు. ఆసియా కప్ టోర్నీలో అందరం సమష్టిగా కష్టపడ్డాం అని తిలక్ వర్మ పేర్కొన్నాడు. ఫైనల్‌లో చివరి నిమిషం వరకు నరాలు తెగే ఉత్కంఠ

..మిగతా 2లో



03

## హైదరాబాద్ లో మాంసం, మద్యం బంద్

అక్టోబర్ 2న దసరా పండుగ

అదే రోజున గాంధీ జయంతి

గాంధీ జయంతి సందర్భంగా మద్యం, మాంసం అమ్మకాలు బంద్



## డీజీపీ కంటతడి

తల్లిదండ్రులను తలుచుకుని జితేంద్ర ఎమోషనల్

ఉద్యోగరీత్యా ఫ్యామిలీకి, బంధువులకు దూరంగా ఉన్నానని తీవ్ర భావోద్వేగం

కొన్ని సమస్యలను మానవతా కోణంలో పరిష్కరించాం

రాష్ట్రంలో క్రైమ్ రేట్ డౌన్

దేశంలోనే తెలంగాణ పోలీస్ నెంబర్ 1

పదవీ విరమణలో డీజీపీ జితేందర్

తెలంగాణ బ్యూరో, ప్రజాస్వరం :

తెలంగాణ డీజీపీ జితేందర్ కన్నీళ్లు పెట్టుకున్నారు. తన వీడ్కోలు సభలో తల్లిదండ్రులను గుర్తు చేసుకుని ఆయన భావోద్వేగానికి గురయ్యారు. డీజీపీ జితేందర్ పదవి విరమణ సందర్భంగా మంగళవారం (సెప్టెంబర్ 30) తెలంగాణ పోలీస్ అకాడమీలో పోలీసు శాఖ ఫేర్‌వెల్‌డే

..మిగతా 2లో



02

## రూ.50వేలు దాటితే సీజ్!

రాష్ట్రంలో మొదలైన ఎన్నికల తనిఖీలు

అత్యవసరమైతే ఆధారాలు చూపాలి

తక్కువ మొత్తమైతే రెవెన్యూ ఆఫీసర్ల వద్ద జమ

ఎక్కువ డబ్బయితే ఐటీ, జీఎస్టీ శాఖ ద్వారా కోర్టుకు


అమల్లోకి వచ్చిన ఎన్నికల కోడ్

## ఐబొమ్మకు స్ట్రాంగ్ వార్నింగ్

త్వరలోనే ఐబొమ్మ నిర్వాహకులను కూడా అరెస్ట్ చేస్తాం

రూ.2 కోట్లు ఖర్చు చేసి అధునాతన పరికరాలు

హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్




తెలంగాణ బ్యూరో, ప్రజాస్వరం :

సినీ అభిమానులకు 'ఐబొమ్మ' వెబ్‌సైట్ గురించి ప్రత్యేకంగా పరిచయం చేయాల్సిన అవసరం లేదు. ప్రముఖ ఓటీటీలో రిలీజైన కొత్త సినిమాలను నిమిషాల వ్యవధిలో పైసా ఖర్చు లేకుండా హెచ్‌డీ క్వాలిటీతో అభిమానులకు ఐబొమ్మ (బప్పం) అందిస్తోంది. అమెజాన్ ప్రైమ్,

..మిగతా 3లో

## డ్రగ్స్, సైబర్ మోసాలపై ఉక్కుపాదం

హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌గా సజ్జనార్ బాధ్యతలు

"ప్రజా సంక్షేమ పోలీసింగ్" కాన్సెప్ట్ పరిచయం

ట్రాఫిక్ సమస్యల పరిష్కారంపై దృష్టి

మహిళల భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యం

హైదరాబాద్ సీపీగా బాధ్యతలు స్వీకరించిన సజ్జనార్



తెలంగాణ బ్యూరో, ప్రజాస్వరం :

హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన సజ్జనార్, నగరంలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ప్రజల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తామని చెప్పారు. ప్రజల భాగస్వామ్యంతోనే పోలీసింగ్ సాధ్యమని, ప్రతి పౌరుడు పోలీసుగా భావించి నేరాల గురించి సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు. సజ్జనార్ పీపుల్ వెల్ఫేర్ పోలీసింగ్ (ప్రజా సంక్షేమ పోలీసింగ్) అనే కొత్త కాన్సెప్ట్‌ను పరిచయం చేశారు. ఇందులో లా అండ్ ఆర్డర్ నిర్వహణతో పాటు ప్రజల సంక్షేమంపై కూడా దృష్టి పెడతామని ఆయన వివరించారు. దీనిలో భాగంగా సైబర్ నేరాలు, ఆర్థిక మోసాలు, అలాగే నకిలీ వస్తువులు, కల్తీ ఆహారం వంటి వాటిపై కూడా దృష్టి సారించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడతామని తెలిపారు. అలాగే సజ్జనార్ కొన్ని కీలక అంశాలపై ప్రత్యేకంగా దృష్టి పెడతామని స్పష్టం

..మిగతా 3లో



02

## జూబ్లీహిల్స్‌లో 3.99 లక్షల మంది ఓటర్లు

పురుషులు 2,07,382, మహిళలు 1,91,593

25 మంది థర్డ్ జెండర్ ఓటర్లు

జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో 95 మంది విదేశీ ఓటర్లు

తుది ఓటరు జాబితా విడుదల చేసిన ఎలక్షన్ కమిషన్

# రూ.50వేలు దాటితే సీజ్!

- రాష్ట్రంలో మొదలైన ఎన్నికల తనిఖీలు
- అత్యవసరమైతే ఆధారాలు చూపాలి
- తక్కువ మొత్తమైతే రెవెన్యూ ఆఫీసర్ల వద్ద జమ
- ఎక్కువ డబ్బయితే ఐటీ, జీఎస్టీ శాఖ ద్వారా కోర్టుకు
- అమల్లోకి వచ్చిన ఎన్నికల కోడ్

తెలంగాణ బ్యూరో, ప్రజాస్వరం :

రాష్ట్రంలో స్థానిక సమరానికి తెరలేవడంతో సోమవారం నుంచి ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులోకి వచ్చింది. హైదరాబాద్, మేడ్చల్‌మల్కాజిగిరి మినహా మిగతా జిల్లాల్లో నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం ఆయా జిల్లాల కలెక్టర్లను ఆదేశిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో మంగళవారం తెలంగాణలో స్థానిక ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో అధికారులు తనిఖీలు ప్రారంభించారు. పోలీసులు, ఆబ్కారీ అధికారులు జాతీయ, రాష్ట్ర, జిల్లా రహదారులపై వాహనాలను సోదా చేశారు. రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధనల మేరకు ఒక వ్యక్తి రూ.50 వేల నగదు మాత్రమే తీసుకెళ్లేందుకు అనుమతి ఉంటుంది. అంతకన్నా ఎక్కువ డబ్బు ఉండి దానికి సంబంధించిన సరైన పత్రాలు లేకపోతే దానిని పోలీసులు సీజ్ చేస్తారు. తక్కువ మొత్తంలో దొరికిన డబ్బును రెవెన్యూ అధికారుల వద్ద జమ చేస్తారు. అదే ఎక్కువగా ఉంటే ఎన్నికల అధికారులు, ఆదాయ పన్ను, జీఎస్టీ అధికారులకు సమాచారం అందించి ఆ డబ్బును కోర్టులో జమ చేస్తారు. అత్యవసర వైద్యం, కళాశాల ఫీజులు, వ్యాపారం, పెళ్లిళ్లు వంటి ముఖ్యమైన అవసరాలకు పెద్ద మొత్తంలో నగదు తీసుకెళ్లేవారు సరైన ఆధారాలు దగ్గర ఉంచుకుని అధికారులకు చూపాలి. తనిఖీల సమయంలో ఆధారాలు చూపలేకపోయినా, తర్వాతా ఈ పత్రాలను సమర్పిస్తే జప్తు చేసిన డబ్బును తిరిగి ఇస్తారు. రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చినందున నగదు రవాణాపై నిబంధనలు పాటించాలని ప్రజలకు అధికారులు సూచిస్తున్నారు. మంగళవారం నుంచి బస్సుల్లోనూ పోలీసులు తనిఖీలు చేపట్టనున్నారు.

**ముఖ్యాంశాలు ఇవే :**

ఎన్నికల నిర్వహణతో ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా సంబంధమున్న అధికారుల బదిలీలు, పోస్టింగ్‌లపై నిషేధం ఉంటుంది. ఎవరైనా అధికారి బదిలీ అవసరమని భావిస్తే ముందస్తు అనుమతి తీసుకోవాలి. కోడ్ ప్రాంతాల్లో లౌడ్ స్పీకర్‌లు ఉపయోగించరాదు. ఊరేగింపులు, బహిరంగ సభలు జరపకూడదు. మంత్రులు, ఇతర అధికారులు కొత్త పథకాలు లేదా ప్రాజెక్టులకు ఎలాంటి ఆర్థిక గ్రాంట్‌లను, వాటికి సంబంధించిన వాగ్దానాలను ప్రకటించకూడదు.ఎక్కడ శంకుస్థాపనలు చేయడానికి వీలేదు. మంత్రులు అధికారిక యంత్రాంగాన్ని, వాహనాలను వినియోగించరాదు. ఎవరైనా అధికారి, సిబ్బంది మంత్రిని కలిస్తే తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం 2018లోని సెక్షన్218లో పేర్కొన్న విధంగా సర్వీసు నిబంధనలను ఉల్లంఘించినట్లు భావించి క్రమ శిక్షణ చర్యలు తీసుకోవాలి. ఎన్నికలు ప్రకటించిన సమయం నుంచి మంత్రులు ఇతర అధికారులు విచక్షణ నిధుల నుంచి గ్రాంట్లు/చెల్లింపులను మంజూరు చేయరాదు. గృహ నిర్మాణ పథకం మంజూరై, పని ప్రారంభిస్తే, లబ్ధిదారులకు నిబంధనల ప్రకారం సహాయం అందాలి. ఈ ఎన్నికలు పూర్తయ్యేవరకు కొత్త నిర్మాణాలను చేపట్టడం లేదా కొత్త లబ్ధిదారులకు సహాయాన్ని మంజూరు చేయరాదు. ఎన్నికలు ప్రకటించిన తర్వాత ఉద్యోగ కార్డుదారులు పనిని డిమాండ్ చేస్తే, కొనసాగుతున్న పనిలో వారికి 'ఉపాధి హామీ'లో పనిని కల్పించవచ్చు. కొత్త పనిని ప్రారంభించకూడదు. కరవు, వరదలు, తెగుళ్లు, ఇతర ప్రకృతి వైపరీత్యాలు సంభవిస్తే బాధిత ప్రజలకు సహాయాన్ని ఎస్‌ఈసీ అనుమతితో ప్రభుత్వం నిర్వహించాలి.

# జూబ్లీహిల్స్‌లో 3.99 లక్షల మంది ఓటర్లు

- పురుషులు 2,07,382, మహిళలు 1,91,593
- 25 మంది థర్డ్ జెండర్ ఓటర్లు
- జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో 95 మంది విదేశీ ఓటర్లు
- తుది ఓటరు జాబితా విడుదల చేసిన ఎలక్షన్ కమిషన్

హైదరాబాద్, ప్రజాస్వరం :

జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గానికి త్వరలో ఉప ఎన్నికలు జరగనున్నాయి. మంగళవారం ప్రచురించిన తుది ఓటర్ల జాబితా ప్రకారం ఈ నియోజకవర్గంలో 3,99,000 మంది ఓటర్లు ఉన్నారు. నియోజకవర్గంలో 2,07,382 మంది పురుష ఓటర్లు, 1,91,593 మంది మహిళా ఓటర్లు, 25 మంది థర్డ్ జెండర్ ఓటర్లు ఉన్నారని ప్రధాన ఎన్నికల అధికారి (సీఈఓ) సుదర్శన్ రెడ్డి తెలిపారు. ఈ నియోజకవర్గంలో ప్రతి 1,000 మంది పురుషులకు 924 మంది మహిళలు ఉన్నారు. ఓటర్లలో 1819 ఏళ్ల వయస్సు ఉన్నవారు 6,106 మంది, 80 ఏళ్లు పైబడిన వారు 2,613 మంది, 1,891 మంది వికలాంగులు ఉన్నారు. దివ్యాంగుల ఓటర్లలో 519 మంది దృష్టిలోపం ఉన్నవారు, 667 మంది లోకోమోటివ్ వైకల్యం ఉన్నవారు, 311 మంది మూగ లేదా చెవిటి వారు, 722 మంది ఇతర వైకల్యం కలిగిన వారు ఉన్నట్లు తెలిపారు. 95 మంది విదేశీ ఓటర్లు ఉన్నట్లు తుది ఓటర్ల జాబితా వెల్లడించింది. సెప్టెంబర్ 2న విడుదలైన ముసాయిదా జాబితాలో మొత్తం 3,92,669 మంది ఓటర్లు ఉండగా, 6,976 కొత్త పేర్లను చేర్చడం, 663 మందిని తొలగించడంతో, ఈ సంఖ్య 3,98,982కు చేరుకుంది. సర్వీస్ ఓటర్లతో పాటు, మొత్తం ఓటర్ల సంఖ్య ఇప్పుడు 3,99,000కు చేరుకుంది. నియోజకవర్గంలోని 139 ప్రాంతాల్లో 407 పోలింగ్ కేంద్రాలలో ఉప ఎన్నికకు పోలింగ్ జరగనుంది. ప్రతి పోలింగ్ కేంద్రానికి సగటున 980 మంది ఓటర్లు ఉన్నారు. ఓటర్లు తుది ఓటర్ల జాబితాలో తమ పేర్లను ధృవీకరించుకోవచ్చని, నామినేషన్ల స్వీకరణ చివరి రోజు వరకు అభ్యంతరాలు ఏవైనా ఉంటే సమర్పించవచ్చని ఎన్నికల అధికారి తెలిపారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఈ నియోజకవర్గంలో 3,85,287 మంది ఓటర్లు ఉండగా, ఇప్పుడు ఓటర్ల సంఖ్య 3.49 శాతం పెరిగింది. బీహార్‌లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలతో పాటు తెలంగాణ సహా ఎనిమిది రాష్ట్రాలలో ఉప ఎన్నికలను పర్యవేక్షించడానికి కేంద్ర ఎన్నికల సంఘం పరిశీలకులను నియమించింది. బీఆర్ఎస్ సిట్టింగ్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మరణంతో జూబ్లీహిల్స్‌లో ఉపఎన్నిక అనివార్యమైంది. ఉప ఎన్నికల్లో మాగంటి సునీతను బీఆర్ఎస్ తన అభ్యర్థిగా ప్రకటించింది. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు అభ్యర్థులను ప్రకటించవలసి ఉంది.



# పాకిస్థాన్‌కు మోడీ అంటేనే భయమా

మొదటిపేజీ తరువాయి



చర్యలు తీసుకోరనే ఆలోచనతో ఉండేది. కానీ, మొదటిసారిగా ఉరీ దాడి తర్వాత, భారత సైన్యం పీఓకేలోకి వెళ్లి సర్జికల్ స్ట్రైక్స్ చేసింది. పుల్వామా దాడి తర్వాత బాలాకోట్ స్ట్రైక్స్ చేసింది. తాజాగా, పహల్గామ్ దాడి తర్వాత పాకిస్తాన్‌పై "ఆపరేషన్ సిందూర్" పేరుతో పాకిస్తాన్ అంతటా పాక్ సైన్యం ఎయిర్ బేసులతో పాటు, పాకిస్తాన్ లోపల ఉన్న ఉగ్రస్థావరాలను ధ్వంసం చేసింది. ఇలా భారత్ ప్రతీకారం తీర్చుకోవడం అనేది, మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాతే జరుగుతుండటంతో పాకిస్తాన్, ప్రస్తుత ప్రభుత్వాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. కొన్ని సందర్భాల్లో కాంగ్రెస్, రాహుల్ గాంధీలను పాక్ నాయకులు, ఆ దేశ సెలబ్రిటీలు ప్రశంసించడం చూస్తుంటే, అప్పటి యూపీఏ హయాంలోనే మా పరిస్థితి బాగుండేది అని భావిస్తున్నట్లు కనిపిస్తోంది. పాకిస్తాన్‌తో 1965, 1971, 1999 కార్గిల్ వార్ సమయాల్లో కూడా మన దేశం పాకిస్తాన్‌తో దౌత్య సంబంధాలను ఎప్పుడూ పూర్తిగా తెంచుకోలేదు. పాక్‌కి ఆధారమైన "సిందూ నది ఒప్పందం"ను ఎప్పుడూ నిలుపుదల చేయలేదు. కానీ మోడీ వచ్చిన తర్వాత దాయాదికి క్లియర్ మెసేజ్ ఇచ్చారు. "రక్తం, నీరు కలిసి ప్రవహించవు" అని చెప్పి, సిందూ ఒప్పందాన్ని నిలిపేశారు. దీంతో ఒక్కసారిగా పాకిస్తాన్ లో హాహాకారాలు మొదలయ్యాయి. ఉగ్రవాదం, చర్చలు కలిసి సాగే ప్రసక్తేలేని స్పష్టం చేశారు. ఉగ్రవాదం, వాణిజ్యం కలిసి సాగవని చెప్పారు. మోడీ రాకతో సైన్యానికి పూర్తి స్వేచ్ఛ లభించింది. సరిహద్దు ఉగ్రవాదాన్ని ఎదుర్కొనేందుకు, పాక్ కవ్వింపులను ధీటుగా ఎదుర్కొనేందుకు ఎలాంటి అనుమతులు అక్కర లేకుండా వెంటనే నిర్ణయం తీసుకునే వెసులుబాటు సైన్యానికి కల్పించారు. గతంలో సరిహద్దుల వెంబడి పాక్ సైన్యం కాల్పులు జరపడం, మన సైనికుల్ని అపహరించి తలలు నరికిన సందర్భాలు ఉన్నాయి. కానీ మోడీ ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత పాక్ యాక్షన్‌కు అంతకన్నా సీరియస్ రియాక్షన్ ఉంటుందని తన చర్యల ద్వారా స్పష్టం చేశారు. దీంతో సైన్యం కూడా పాక్‌ని ఎప్పటికప్పుడు దెబ్బతీస్తుంది. ఇన్నాళ్లు, పాకిస్తాన్ తన అణ్వాయుధాలను చూపిస్తూ బ్లాక్‌మెయిల్ చేసేది, ఆపరేషన్ సిందూర్‌తో ఇక ఈ బ్లాక్‌మెయిల్‌ని సహించేది లేదని భారత్ స్పష్టం చేసింది. పాక్ అణ్వాయుధాలు నిల్వ చేస్తారనే ప్రచారం ఉన్న కిరాణా హిల్స్ సమీపంలో భారత్ దాడులు చేసి గట్టి సందేశం ఇచ్చింది. ప్రధాని మోడీ కూడా ఇక పాక్ అణ్వాయుధ బెదిరింపులకు భయపడేది లేదని చెప్పారు. ముంబై ఉగ్రదాడుల సమయంలో భారత్ వైఖరి, కాంగ్రెస్ ప్రతిస్పందనతో పోలిస్తే మోడీ వచ్చాక కాస్త మార్పు వచ్చిందని దేశ ప్రజలే చెబుతున్నారు. అయితే, పాకిస్తాన్ ప్రజలు, అక్కడి నేతలు మోడీ ఎన్నికల్లో ఓడిపోవాలని కోరుకుంటున్నారు. మోడీ ఓడిపోవాలని పాక్ కోరుకుంటున్నట్లు పాక్ మాజీ మంత్రి ఫవాద్ చౌదరి అన్నారు. మాజీ విదేశాంగ మంత్రి బిలావల్ భుట్టో, సిట్టింగ్ ఎంపీలు పదే పదే మోడీని విమర్శిస్తున్నారు. మోడీ దిగిపోతేనే భారత్‌పాక్ సంబంధాలు మెరుగుపడుతాయని అనే వారు కూడా ఉన్నారు. షాహీద్ అఫ్రిది వంటి పాక్ మాజీ ప్లేయర్ కూడా మోడీ ఉంటే కష్టమని చెప్పకనే చెబుతున్నారు. తాజాగా, ఆయన రాహుల్ గాంధీని పొడుగుతూ పాక్ మీడియాలో మాట్లాడటం కూడా వైరల్ అయింది. పాక్ మాజీ విదేశాంగ మంత్రి హీనా రబ్బానీ కర్ మాట్లాడుతూ.. మోడీ వచ్చిన తర్వాత పాకిస్తాన్‌పై ఎప్పుడంటే అప్పుడు, ఎక్కడ అంటే అక్కడ దాడి చేస్తున్నారని చెప్పారు. చివరకు పాక్ ఉగ్రవాదులు కూడా మోడీకి వార్నింగ్ ఇస్తూ మాట్లాడటం ప్రారంభించారు. దీనిని బట్టి చూస్తే, మోడీ పాకిస్తాన్‌ను ఎలా భయపెడుతున్నాడో అర్థం అవుతోంది.

# డీజీపీ కంటతడి

మొదటిపేజీ తరువాయి



కార్యక్రమం నిర్వహించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రీసెంట్‌గా మా తండ్రి చనిపోయారని.. దీంతో తల్లి, తండ్రి ఇద్దరినీ కోల్పోయానని కంటతడి పెట్టుకున్నారు. ఉద్యోగ రీత్యా ఫ్యామిలీ, బంధువులకు దూరంగా ఉండాల్సి వచ్చిందని.. ఈ విషయాన్ని అర్థం చేసుకుంటారని అనుకుంటున్నానని అన్నారు. తనను అర్థం చేసుకుని సహకరించిన తన భార్య, పిల్లలకు కృతజ్ఞతలు తెలిపారు. పంజాబ్‌లో పుట్టి పెరిగిన తాను.. గత 33 సంవత్సరాలుగా ఏపీ, తెలంగాణలో కీలక పదవుల్లో పని చేశానని తెలిపారు. పోలీస్ శాఖలో ఉండి ప్రజలకి సేవ చేయడం తన జీవితంలో మర్చిపోలేని అనుభవమన్నారు. నా 40 ఏళ్ల జీవితం 40 రోజుల్లా గడిచిపోయిందని అన్నారు. తనపై నమ్మకం ఉంచి డీజీపీగా అవకాశం ఇచ్చినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు. రాష్ట్రంలో గత 15 నెలల్లో లా అండ్ ఆర్డర్, సైబర్ క్రైమ్, నేరాలు అదుపులో ఉన్నాయని.. నక్సలిజం, టెర్రరిజం నుంచి ప్రజలకు రక్షణ కల్పించామని తెలిపారు. రాష్ట్రంలో వరదలను సమర్థంగా ఎదుర్కొన్నామని అదే విధంగా హైదరాబాద్‌లో గణేష్ నిమజ్జనం, శ్రీరామ నవమి, బక్రీద్ వంటి పండగల్లో చిన్న తప్పిదం లేకుండా నిర్వహించామని పేర్కొన్నారు. తెలంగాణ పోలీస్ శాఖ కేవలం తెలంగాణ ప్రజల కోసమే కాకుండా ఇతర రాష్ట్రాల కోసం కూడా పని చేసిందని.. ఇతర రాష్ట్రాల్లో బెట్టింగ్ యాప్స్ నిర్వాహకులను అరెస్ట్ చేయడం, సైబర్ నేరగాళ్లని పట్టుకోవడం, ఆర్థిక నేరాలు చేసే వారిని అరెస్ట్ చేయడమే ఇందుకు సాక్ష్యమన్నారు. తెలంగాణ పోలీస్ శాఖ మీద నాకు పూర్తి నమ్మకం ఉందని.. శాంతి భద్రతలు కాపాడటంలో ఎప్పుడు ముందుంటారని కొనియాడారు. దేశంలోనే తెలంగాణ పోలీస్ శాఖ నెంబర్ వన్ స్థానంలో ఉందన్నారు. డ్రగ్స్, సైబర్ క్రైమ్స్ ప్రస్తుత రోజుల్లో పోలీసులకు సవాల్‌గా మారాయని.. అయినప్పటికీ సాంకేతికతను అందిపుచ్చుకుని కేసులు ఛేదించడంలో తెలంగాణ పోలీసులు ముందున్నారని అన్నారు. తెలంగాణ కొత్త డీజీపీగా నియామకమైన శివధర్ రెడ్డి ఆ పదవికి అర్హుడని అన్నారు. మా ఇద్దరి మధ్య మంచి స్నేహ బంధం ఉందని.. ఎన్నో ఏళ్ళు పోలీస్ శాఖలో వివిధ విభాగాల్లో కలిసి పని చేశామని గుర్తు చేశారు. శివధర్ రెడ్డి సేవలు తెలంగాణ ప్రజలకి ఎంత గానో ఉపయోగపడతాయని అన్నారు.



# కళ్ల ముందు దేశమే కనిపించింది

మొదటిపేజీ తరువాయి



కొనసాగిన విషయం తెలిసిందే. ఓటమి తీరాలకు వెళ్తున్న మ్యాచ్‌కు ఒంటరి పోరాటంతో తిలక్ గెలుపు బాటలు వేశాడు. ఆసియా కప్ 2025 ఫైనల్‌లో తిలక్ వర్మ వీరోచిత పోరాటంతో తెలుగోడి సత్తా ప్రపంచానికి చాటి చెప్పాడు. 53 బంతుల్లో 3 ఫోర్లు, 4 సిక్సులతో 69 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు. హై ఓల్టేజ్ మ్యాచ్‌లో చెలరేగిన తిలక్ పేరు దేశవ్యాప్తంగా మార్మోగుతోంది. మనోడిపై అందరూ ప్రశంసలు కురిపిస్తున్నారు. తిలక్ సోమవారం యూఏఈ నుంచి హైదరాబాద్ చేరుకున్నాడు. శంషాబాద్ ఎయిర్ పోర్టులో అతడికి ప్రభుత్వ అధికారులు, ఫాన్స్ ఘన స్వాగతం పలికారు. తిలక్ వర్మ మంగళవారం లింగంపల్లిలోని లేగల గ్రౌండ్‌కు వెళ్లారు. అక్కడ శిక్షణ పొందుతున్న ఆటగాళ్లతో సరదాగా ముచ్చటించారు. అనంతరం తిలక్ వర్మ మీడియాతో మాట్లాడుతూ.. 'చాలా సంతోషంగా ఉంది. ఆసియా కప్ ఫైనల్‌లోని ఇన్నింగ్స్ ఎప్పటికీ గుర్తుంటుంది. ఫైనల్‌లో అందరం సమష్టిగా కష్టపడ్డాం. నేను చాలా ఒత్తిడిలోనే బ్యాటింగ్ చేశా. దేశాన్ని గెలిపించాలన్న లక్ష్యంతో ఆడా. పాకిస్థాన్ ప్లేయర్స్ చాలా ఒత్తిడికి గురిచేశారు, అయినా పట్టించుకోలేదు. మ్యాచ్ గెలిచి వారికి ధీటుగా బదులివ్వాలని అనుకున్నా. టోర్నీలో ప్రతి మ్యాచ్‌లో వ్యూహాలు మార్చుకుంటూ ముందుకువెళ్లాం. నా విజయంలో తల్లిదండ్రులు, కోచ్ దే కీలక పాత్ర. నా క్రికెట్ కెరీర్ కోసం చిన్నప్పటినుంచి ఎంతో కృషి చేశారు' అని చెప్పాడు. 'విరాట్ కోహ్లీ నాకు ఎంతో స్ఫూర్తినిచ్చారు. కోహ్లీతో నన్ను పోల్చడం గర్వంగా అనిపిస్తోంది. భారత జట్టులో అద్భుతమైన బౌలర్లు ఉన్నారు. ఆసియా కప్ 2025 ఫైనల్‌లో గెలవడం ఆనందంగా ఉంది. మా కళ్ల ముందు దేశమే కనిపించింది' తిలక్ వర్మ భావోద్వేగం చెందాడు. నిన్న శంషాబాద్ ఎయిర్ పోర్టులో మాట్లాడుతూ.. ఆపరేషన్ తిలక్ వర్మ అని దేశమంతా అంటుండటం చాలా గర్వంగా ఉందన్నాడు. ఈ సంతోషాన్ని ఎలా పంచుకోవాలో కూడా తెలియడం లేదని తిలక్ తెలిపాడు.

**రేవంత్‌రెడ్డిని కలిసిన తిలక్ వర్మ..**

ఆసియా కప్2025 ఫైనల్ మ్యాచ్ లో పాక్‌పై భారత్ ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. ఈ విజయంలో కీలకపాత్ర పోషించిన తిలక్ వర్మ తాజాగా సీఎం రేవంత్‌రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా తిలక్ వర్మను రేవంత్ సత్కరించి అభినందించారు. తిలక్ సీఎంకి తన బ్యాట్‌ను బహూకరించాడు. ఈ కార్యక్రమంలో మంత్రి వాకిటి శ్రీహరి, శాట్స్ ఛైర్మన్ శివసేనా రెడ్డి, శాట్స్ ఎండీ సోనిబాల దేవి, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీనివాసరాజు, ఖైరతాబాద్ డీసీసీ అధ్యక్షుడు రోహిన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా.. తిలక్ వర్మ ఈరోజు లింగంపల్లిలోని లేగల గ్రౌండ్‌కు వెళ్లారు. అక్కడ శిక్షణ పొందుతున్న ఆటగాళ్లతో సరదాగా ముచ్చటించారు. అనంతరం తిలక్ వర్మ మీడియాతో మాట్లాడుతూ.. జట్టు సభ్యులం అందరం కలిసి టీమిండియా గెలుపు కోసం కృషి చేశాం అని ఆసియా కప్ 2025 ఫైనల్ హీరో, తెలుగు ఆటగాడు తిలక్ వర్మ తెలిపాడు. ఫైనల్ మ్యాచ్‌లో పాకిస్థాన్‌పై మన దేశాన్ని గెలిపించాలనే లక్ష్యంతోనే ఆడానని చెప్పాడు. ఆసియా కప్ ఫైనల్‌లో చాలా ఒత్తిడిలోనే తాను బ్యాటింగ్ చేశానన్నాడు. ఆసియా కప్ టోర్నీలో అందరం సమష్టిగా కష్టపడ్డాం అని తిలక్ వర్మ పేర్కొన్నాడు. ఫైనల్‌లో చివరి నిమిషం వరకు నరాలు తెగే ఉత్కంఠ కొనసాగిన విషయం తెలిసిందే. ఓటమి తీరాలకు వెళ్తున్న మ్యాచ్‌కు ఒంటరి పోరాటంతో తిలక్ గెలుపు బాటలు వేశాడు. ఆసియా కప్ 2025 ఫైనల్‌లో తిలక్ వర్మ వీరోచిత పోరాటంతో తెలుగోడి సత్తా ప్రపంచానికి చాటి చెప్పాడు. 53 బంతుల్లో 3 ఫోర్లు, 4 సిక్సులతో 69 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు. హైఓల్టేజ్ మ్యాచ్‌లో చెలరేగిన తిలక్ పేరు దేశవ్యాప్తంగా మార్మోగుతోంది. మనోడిపై అందరూ ప్రశంసలు కురిపిస్తున్నారు. తిలక్ సోమవారం యూఏఈ నుంచి హైదరాబాద్ చేరుకున్నాడు. శంషాబాద్ ఎయిర్ పోర్టులో అతడికి ప్రభుత్వ అధికారులు, ఫాన్స్ ఘన స్వాగతం పలికారు. 'చాలా సంతోషంగా ఉంది. ఆసియా కప్ ఫైనల్‌లోని ఇన్నింగ్స్ ఎప్పటికీ గుర్తుంటుంది. ఫైనల్‌లో అందరం సమష్టిగా కష్టపడ్డాం. నేను చాలా ఒత్తిడిలోనే బ్యాటింగ్ చేశా. దేశాన్ని గెలిపించాలన్న లక్ష్యంతో ఆడా. పాకిస్థాన్ ప్లేయర్స్ చాలా ఒత్తిడికి గురిచేశారు, అయినా పట్టించుకోలేదు. మ్యాచ్ గెలిచి వారికి ధీటుగా బదులివ్వాలని అనుకున్నా. టోర్నీలో ప్రతి మ్యాచ్‌లో వ్యూహాలు మార్చుకుంటూ ముందుకువెళ్లాం. నా విజయంలో తల్లిదండ్రులు, కోచ్ దే కీలక పాత్ర. నా క్రికెట్ కెరీర్ కోసం చిన్నప్పటినుంచి ఎంతో కృషి చేశారు' అని చెప్పాడు.

# ఈడీ విచారణకు హాజరైన ఊర్వశి రౌతేలా

- ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్ కేసులో నటి ఊర్వశి రౌతేలా విచారణ
- ఢిల్లీలోని ఈడీ ప్రధాన కార్యాలయంలో హాజరు
- 1xBet యాప్‌కు సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ప్రశ్నలు
- ఆన్‌లైన్ గేమింగ్‌ను నియంత్రించేందుకు ప్రభుత్వం కొత్త చట్టం



హైదరాబాద్, ప్రజాస్వరం

ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లకు సంబంధించి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) దర్యాప్తును ముమ్మరం చేసింది. తాజాగా ఈ కేసులో ప్రముఖ నటి, మోడల్ ఊర్వశి రౌతేలా నేడు ఢిల్లీలోని ఈడీ ప్రధాన కార్యాలయంలో విచారణకు హాజరయ్యారు. 1xBet అనే ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌కు సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ఆమెను అధికారులు ప్రశ్నిస్తున్నట్లు సమాచారం. ఈ నెలాఖరున విచారణకు హాజరు కావాలంటూ ఈడీ అధికారులు ఊర్వశికి గతంలోనే సమన్లు జారీ చేశారు. ఈ నేపథ్యంలో ఆమె మంగళవారం ఈడీ అధికారుల ముందు హాజరయ్యారు. ఈ కేసులో సెలబ్రిటీల ప్రమేయంపై ఈడీ లోతుగా దర్యాప్తు చేస్తోంది. ఊర్వశికి ముందు, ఇదే కేసుకు సంబంధించి భారత మాజీ క్రికెటర్లు శిఖర్ ధావన్, సురేశ్ రైనాలను కూడా ఈడీ అధికారులు విచారించారు. 1xBet యాప్ ప్రచార ఒప్పందాలకు సంబంధించి వారి నుంచి వివరాలు సేకరించినట్లు తెలిసింది. సైప్రస్ కేంద్రంగా పనిచేసే 1xBet సంస్థ, ప్రపంచంలోని అతిపెద్ద ఆన్‌లైన్ క్యాసినోల లో ఒకటిగా పేరుపొందింది. అనేక దేశాల్లో ఆర్థికపరమైన అవకతవకల ఆరోపణలు ఎదుర్కొని అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్ వంటి దేశాల్లో తమ సేవలను నిలిపివేసింది. గతేడాది దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన మహాదేవ్ సత్తా యాప్ కుంభకోణం తరహాలోనే ఈ కేసు కూడా కొనసాగుతోంది. ఆ కేసులో రణ్‌బీర్ కపూర్, శ్రద్ధా కపూర్ వంటి పలువురు సినీ తారలను ఈడీ విచారించిన విషయం తెలిసిందే. ఆన్‌లైన్ గేమింగ్, బెట్టింగ్ కార్యకలాపాలను నియంత్రించేందుకు కేంద్ర ప్రభుత్వం ఇటీవలే పార్లమెంటులో ఒక కొత్త బిల్లును ఆమోదించింది. డబ్బుతో కూడిన అన్ని ఆన్‌లైన్ గేమ్‌లను నిషేధించడమే లక్ష్యంగా ఈ చట్టాన్ని రూపొందించారు.

# H1B వీసాలపై ట్రంప్ సర్కార్ కఠిన నిబంధనలు

- భారత్ వైపు చూస్తున్న అమెరికా టెక్ కంపెనీలు
- కీలకమైన, ఉన్నత స్థాయి పనులు ఇండియాకు తరలింపు



హైదరాబాద్, ప్రజాస్వరం

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకుంటున్న కఠినమైన హెచ్1బీ వీసా నిర్ణయాలు, భారత టెక్ రంగానికి పరోక్షంగా మేలు చేసేలా కనిపిస్తున్నాయి. వీసా నిబంధనలను కఠినతరం చేస్తుండటంతో, అమెరికన్ కంపెనీలు తమ కీలకమైన ప్రాజెక్టులను, ఉన్నత స్థాయి పనులను భారత్‌లోని తమ కార్యాలయాలకు తరలించేందుకు సిద్ధమవుతున్నాయి. ఈ పరిణామం దేశంలోని గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ల (జీసీసీ) అభివృద్ధికి మరింత ఊతమిస్తుందని ఆర్థిక నిపుణులు, పారిశ్రామిక వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఇటీవల ట్రంప్ సర్కార్ కొత్త H1B వీసా దరఖాస్తు ఫీజును ప్రస్తుతం ఉన్న 2,000 5,000 డాలర్ల నుంచి ఏకంగా లక్ష డాలర్లకు పెంచింది. దీనికి తోడు, సోమవారం కొందరు యూఎస్ సెనేటర్లు H1B, L1 వీసా ప్రోగ్రామ్‌లలోని లోపాలను సరిదిద్దేందుకు ఓ కొత్త బిల్లును కూడా ప్రవేశపెట్టారు. ఈ పరిణామాలతో అమెరికాలో విదేశీ నిపుణులను నియమించుకోవడం కంపెనీలకు మరింత వ్యయభరితంగా, సంక్లిష్టంగా మారింది. దీంతో ప్రత్యామ్నాయ మార్గాలపై దృష్టి సారించిన సంస్థలు, భారత్‌లోని తమ జీసీసీలను ఆశ్రయిస్తున్నాయి. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ఉన్న జీసీసీల లో సగానికి పైగా, అంటే దాదాపు 1,700 సెంటర్లు ఒక్క భారత్‌లోనే ఉన్నాయి. ఇవి కేవలం టెక్ సపోర్ట్ కేంద్రాలుగా మాత్రమే కాకుండా, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), ప్రాడక్ట్ డెవలప్‌మెంట్, సైబర్‌సెక్యూరిటీ, అనలిటిక్స్, రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ వంటి అత్యంత కీలకమైన విభాగాల్లోనూ పనిచేస్తున్నాయి. ఈ విషయంపై డెలాయిట్ ఇండియా భాగస్వామి రోహన్ లోబో మాట్లాడుతూ, "ఈ సమయంలో జీసీసీలు చాలా కీలక పాత్ర పోషించనున్నాయి. ఇప్పటికే పలు అమెరికన్ కంపెనీలు తమ వర్క్‌ఫోర్స్ వ్యూహాలను పునఃసమీక్షిస్తున్నాయి. ముఖ్యంగా ఫైనాన్షియల్ సర్వీసులు, టెక్నాలజీ రంగాల్లో ఈ మార్పు స్పష్టంగా కనిపిస్తోంది" అని వివరించారు. అనేక కంపెనీలకు జీసీసీలను ఏర్పాటు చేయడంలో సహాయపడిన ఏఎన్ఎస్ఆర్ (ANSR) వ్యవస్థాపకుడు లలిత్ అహూజా కూడా ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. "ఈ మార్పుపై కంపెనీల మధ్య తీవ్రమైన చర్చ జరుగుతోంది. త్వరగా నిర్ణయాలు తీసుకోవాలనే ఆత్రుత కనిపిస్తోంది" అని ఆయన తెలిపారు. నిపుణుల అంచనా ప్రకారం, వీసా నిబంధనలు ఇలాగే కొనసాగితే, అమెరికాలోని వ్యూహాత్మక ఉద్యోగాలు సైతం భారత్‌కు తరలిరావడం ఖాయంగా కనిపిస్తోంది.

# చిత్తూరులో మైనర్ బాలికపై అత్యాచారం

- ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకున్న పోలీసులు..
- రాజకీయ రంగు పులుముకున్న ఈ అత్యాచారం కేసు..

హైదరాబాద్, ప్రజాస్వరం

చిత్తూరు జిల్లాలో దారుణం చోటు చేసుకుంది. మైనర్ బాలికపై అత్యాచారం జరిగిన ఘటన తీవ్ర కలకలం రేపుతుంది. ఈ నెల 25వ తేదీన చిత్తూరులోని నగరవనం పార్కుకు వెళ్లిన ప్రేమ జంటను ముగ్గురు దుండగులు అడ్డుకున్నారు. మొదట విలువైన వస్తువులను దోచుకుని, అనంతరం ప్రియుడిని బంధించి, అక్కడ ఉన్న మైనర్ బాలికపై ఒకరి తరువాత మరొకరు అత్యాచారానికి పాల్పడ్డారు. ఇక, నిందితులైన మురకంబట్టుకు చెందిన మహేష్, కిషోర్, సంతపేటకు చెందిన హేమంత్ ప్రసాద్ పై పోక్సో కేసుతో పాటు SC,ST కేసు నమోదు అయిందని డీఎస్పీ సాయినాథ్ వెల్లడించారు.అయితే, ఈ వ్యవహారం కాస్త రాజకీయ రంగు పులుముకుంది. అత్యాచారానికి పాల్పడిన నిందితులు మీ పార్టీకి చెందిన వారంటే కాదు మీ పార్టీకి చెందిన వారంటూ అధికార ప్రతిపక్ష పార్టీలు ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటున్నారు. కాగా, నిందితులు ముగ్గురు కూడా గత ఐదేళ్లుగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలోనే స్థానిక వైసీపీ నేత విజయానంద రెడ్డి దగ్గర పని చేసే వారని దానికి సంబంధించిన ఫోటోలను విడుదల చేశారు చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్. ఇక, టీడీపీకి కౌంటర్ గా గత నెల 25వ తేదీన అధికారికంగా నిందితులు ముగ్గురు టీడీపీలో చేరారని చిత్తూరు ఎమ్మెల్యే స్వయంగా కండువా చేసి పార్టీలో ఆహ్వానించిన వీడియోలను ఫోటోలను వైసీపీ ఇంఛార్జ్ విజయ నంద రెడ్డి రిలీజ్ చేశారు. ఇలా ఓవైపు అత్యాచార ఘటనపై పోలీసుల విచారణ కొనసాగుతుంటే మరోవైపు రాజకీయంగాను ఈ అంశం తీవ్ర దుమారం రేపుతుంది.



# డ్రగ్స్, సైబర్ మోసాలపై ఉక్కుపాదం

మొదటిపేజీ తరువాయి

చేశారు. ఇందులో డ్రగ్స్ సమస్యకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, ప్రభుత్వం కూడా దీనిపై దృష్టి పెట్టిందని చెప్పారు. డ్రగ్స్‌కు బానిసలైన యువత, కుటుంబాలు నష్టపోకుండా డ్రగ్స్ దందాపై ఉక్కుపాదం మోపుతామని హెచ్చరించారు. అలాగే సైబర్ నేరాలు, డిజిటల్ అరెస్ట్, స్టాక్ అడ్వైజర్ మోసాలు పెరిగాయని, ముఖ్యంగా పెన్షనర్లు, వృద్ధులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కష్టపడితేనే డబ్బు వస్తుందని, సులభంగా డబ్బు సంపాదించే పద్ధతులను నమ్మవద్దని కోరారు. మరోవైపు సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లు, సెలబ్రిటీలు బెట్టింగ్ యాప్‌లను, ఇతర ఆన్‌లైన్ మోసపూరిత యాప్‌లను ప్రచారం చేయవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. గతంలో ఆన్‌లైన్ బెట్టింగ్ వల్ల ఎంతోమంది కుటుంబాలు నష్టపోయాయని గుర్తు చేశారు. ఇక నగరంలోని ట్రాఫిక్ సమస్యను పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామని, రోడ్డుపై ప్రజల సమయం తగ్గించేందుకు కృషి చేస్తామని చెప్పారు. డ్రంకెన్ డ్రైవింగ్‌పై కఠినంగా వ్యవహరిస్తామని, తాగిన మత్తులో డ్రైవింగ్ చేయడం ఒక రకంగా 'రోడ్ టెర్రరిజం' వంటిదని అభివర్ణించారు. అలాగే ముఖ్యంగా మహిళల భద్రతకు అధిక ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. ఇక నగరంలో నేరాలను తగ్గించడంలో, నేరస్తులను పట్టుకోవడంలో సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడతాయని, వాటి ప్రాముఖ్యత చాలా ఎక్కువగా ఉందని అన్నారు.




# సర్పంచ్ ఎన్నికలు జరగవు

మొదటిపేజీ తరువాయి

విడుదలైందని అశావహులు దసరాకు ఎక్కువగా ఖర్చు పెట్టుకోవద్దని సూచించారు. బీసీ రిజర్వేషన్ల జీవో అంశం కోర్టులో పెండింగ్‌లో ఉందని తెలిపారు. బీసీ రిజర్వేషన్లకు ఏ పార్టీ వ్యతిరేకం కాదని తెలిపారు. రేవంత్ రెడ్డికి బీసీల మీద ప్రేమ లేదని తేలిపోయిందని తెలిపారు. బీసీ రిజర్వేషన్లపై రేవంత్ సర్కార్ సరైన పద్ధతి లో ముందుకు వెళ్లడం లేదని విమర్శించారు. బీసీ రిజర్వేషన్లపై ప్రభుత్వం జారీ చేసిన జీవో చట్టబద్ధంగా నిలిచే అవకాశం లేదని నిపుణులు చెబుతున్నారని అన్నారు. ఒకవేళ కోర్టు ఈ జీవోను కొట్టివేస్తే... వారు అన్ని ప్రయత్నాలు చేసినప్పటికీ కోర్టు కొట్టివేసిందని సాకు చెప్పే అవకాశం ఉందని ఆరోపించారు. తెలంగాణలోని స్థానిక సంస్థల ఎన్నికల్లో లక్షల మంది బరిలో నిలుస్తారని చెప్పారు. ఇప్పటికే గ్రామీణ ప్రాంతాల్లో ఎన్నికల కోసం దావత్‌లు ఇస్తున్నారని, ఎంత ఖర్చైనా గెలవాలని చూస్తారని అన్నారు. డబ్బులు లేకుండా ఎన్నికలు జరిగే పరిస్థితి లేదని చెప్పుకొచ్చారు. అభ్యర్థులు ఖర్చు పెట్టిన తర్వాత... ఈ ఎన్నికల ప్రక్రియ చెల్లకపోతే పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. ప్రభుత్వం ఏ నిర్ణయం చేసినా అది చట్టబద్ధంగా ఉండాలని అన్నారు. రాష్ట్రంలో ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, సర్పంచ్‌లు, వార్డు మెంబర్స్ గా పోటీ చేసే వాళ్లు జాగ్రత్తగా ఉండాలని కోరారు. ఎంపీ, ఎమ్మెల్యే ఎన్నికల కన్నా సర్పంచ్, వార్డు మెంబర్ ఎన్నికలకు చాలా లెక్కలు ఉంటాయని తెలిపారు. దావత్‌లు ఇస్తూనే ఉంటారని చెప్పారు. అయితే ఇప్పుడు డబ్బులు ఖర్చు చేసినప్పటికీ... అక్టోబర్ 8వ తేదీన కోర్టు ఏం తీర్పు ఇస్తుందనేది తెలియదు కదా అని అన్నారు. తాను ఎవరిని నిరుత్సాహపరచలేదని... నిపుణులు చెబుతున్న ప్రకారం ఎన్నికల ప్రక్రియ ముందుకు వెళ్లే అవకాశం ఉండకపోవచ్చని మాత్రమే చెబుతున్నానని అన్నారు.

# హైదరాబాద్‌లో మాంసం, మద్యం బంద్

- అక్టోబర్ 2న దసరా పండుగ
- అదే రోజున గాంధీ జయంతి
- గాంధీ జయంతి సందర్భంగా మద్యం, మాంసం అమ్మకాలు బంద్



దసరా పండుగ వేళ (అక్టోబర్ 2) హైదరాబాద్ లో మాంసం, మద్యం బంద్ కానుంది. అదే రోజున గాంధీ జయంతి రావడంతో వీటిపై నిషేధం ఉండనుంది. ఆ రోజున నగరవ్యాప్తంగా మాంసం విక్రయాలపై సంపూర్ణ నిషేధం విధిస్తున్నట్లు జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ ఉత్తర్వులు జారీ చేశారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని అన్ని రిటైల్ మాంసం దుకాణాలు, చికెన్ సెంటర్లు, స్లాటర్ హౌస్‌లను (కబేళాలు) అక్టోబర్ 2న తప్పనిసరిగా మూసి ఉంచాలని ఆ ఆదేశాల్లో పేర్కొన్నారు. మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని ప్రతి ఏటా ఈ నిబంధనను పాటిస్తున్నట్లు కమిషనర్ తన ప్రకటనలో గుర్తుచేశారు. జీహెచ్ఎంసీ చట్టం 1955, సెక్షన్ 533B కింద స్టాండింగ్ కమిటీ చేసిన తీర్మానం ప్రకారం ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన వివరించారు. ఈ ఉత్తర్వులను కఠినంగా అమలు చేయాలని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సాధారణంగా దసరా పండుగ రోజు మాంసం అమ్మకాలు అత్యధికంగా ఉంటాయి. ఈసారి గాంధీ జయంతి కారణంగా దుకాణాలు మూసివేయాలన్న ఆదేశాలు రావడంతో విక్రయదారులు ఆందోళన చెందుతున్నారు. పండుగ సీజన్‌లో వ్యాపారంపై తీవ్ర ప్రభావం పడుతుందని వారు వాపోతున్నారు. దీంతో మాంసం ప్రియులు దసరా వేడుకల కోసం ఒకరోజు ముందుగానే మాంసం కొనుగోలు చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.

# ఐబొమ్మకు స్ట్రాంగ్ వార్నింగ్

మొదటిపేజీ తరువాయి

జియో హాట్‌స్టార్, నెట్‌ఫ్లిక్స్, ఆహా వంటి ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్స్ సబ్‌స్క్రిప్షన్ తగ్గడానికి కూడా పైరసీ సైట్ ఐబొమ్మనే కారణం. మొన్నటివరకు కేవలం ఓటీటీలో రిలీజ్ అయిన కంటెంట్ మాత్రమే పైరసీ చేసి తమ సైట్‌లో పెడుతూ వచ్చిన ఐబొమ్మ.. కొద్ది రోజుల నుంచి టాలీవుడ్‌లో రిలీజ్ అవుతున్న కొత్త సినిమాల థియేటర్ హెచ్‌డీ ప్రింట్‌ను సైతం పైరసీ చేసి రిలీజ్ చేస్తోంది. కొన్నేళ్లుగా టాలీవుడ్‌ను పట్టిపీడిస్తోన్న పైరసీ సైట్‌కు సీపీ ఆనంద్ వార్నింగ్ ఇచ్చారు. భారీ పైరసీ ముఠాలను హైదరాబాద్ సిటీ సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్ట్ చేశారు. కేసుకు సంబంధించిన వివరాలను టాలీవుడ్ సినీ పెద్దలకు పోలీసులు వివరించారు. ఈ సమావేశంలో హీరోలు చిరంజీవి, నాగార్జున, వెంకటేశ్, నాని, రామ్, నాగచైతన్య.. ప్రముఖ నిర్మాత దిల్ రాజుతో పటు పలువురు దర్శకులు హాజరయ్యారు. ఈ సమావేశంలో ఒక పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పైరసీ ముఠాల పని తీరును పోలీసులు వివరించారు. సినిమాలు థియేటర్ రిలీజ్ రాకముందే హెచ్‌డీ క్వాలిటీ ప్రింట్లు ఎలా బయటకు వస్తున్నాయో తెలుసుకుని అందరూ షాక్ అయ్యారు. హ్యాకర్లకు, పైరసీ ముఠాలకు బెట్టింగ్ యాప్‌ల నిర్వాహకులే సహకరిస్తున్నారని పోలీసులు స్పష్టం చేశారు. మీటింగ్ సందర్భంగా సీపీ ఆనంద్ పైరసీ ముఠాలకు వార్నింగ్ ఇచ్చారు. త్వరలోనే ఐబొమ్మ నిర్వాహకులను కూడా అరెస్ట్ చేస్తాం అని చెప్పారు. 'ఐబొమ్మ నిర్వాహకులను త్వరలోనే పట్టుకుంటాము. దాదాపు రూ.2 కోట్లు ఖర్చు చేసి అధునాతన పరికరాలు వాడి పైరసీ ముఠాను పట్టుకున్నాము. ఐబొమ్మ నిర్వాహకులను సైతం పట్టుకుంటాం' అని చెప్పారు. ఐబొమ్మకు చెందిన నలుగురిని ఇప్పటికే అరెస్ట్ చేసినట్లు తెలుస్తోంది. అయితే అసలు వ్యక్తి ఎవరన్నది మాత్రం ఇంకా తెలియరాలేదట. విషయం తెలిసిన ఐబొమ్మ ఫాన్స్ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. టికెట్స్ రేట్స్ భారీగా పెంచితే.. సామాన్య జనాలు కుటుంబంతో ఎలా సినిమా చూడాలి? అని సినీ పెద్దలను ప్రశ్నిస్తున్నారు.



## ఎల్లమ్మ ఆలయం వద్ద అన్నదానం

**శామీర్ పేట, సెప్టెంబర్ 30(ప్రజాస్వరం) :**
శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద ఘనంగా అన్న ప్రసాద వితరణ చేపట్టారు. మండల కేంద్రం శామీర్ పేట లోని శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద మంగళవారం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయం వద్ద శామీర్ పేటకు చెందిన గౌడ సంఘం ఆధ్వర్యంలో అన్నదానం చేపట్టగా అల్వాల్ కు చెందిన ప్రేమ్ కుమార్ వారి కుటుంబ సభ్యులు 50 కేజీల బియ్యం, తూముకుంటకు చెందిన మాధవరెడ్డి 25 కేజీల బియ్యం, అలియాబాద్ కు చెందిన సాయి కృష్ణ 25 కేజీల బియ్యం అందజేశారు. ఎల్లమ్మ తల్లి ఆలయానికి విచ్చేసే భక్తులు, మాజీ ప్రజా ప్రతినిధులు, రాజీవ్ రహదారిపై వెళ్లే భక్తులు అన్న ప్రసాదం స్వీకరించారు.

## కనకదుర్గాదేవిగా అమ్మవారు



**శామీర్ పేట, సెప్టెంబర్ 30 ( ప్రజాస్వరం) :**
శ్రీ గాయత్రి మహా క్షేత్రంలో శ్రీ కనకదుర్గ దేవి అమ్మవారుగా దర్శనమిచ్చారు. శామీర్ పేట మండలం తూంకుంట పరిధిలోని శ్రీ గాయత్రి మహా క్షేత్రంలో శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆలయ వ్యవస్థాపకులు శిష్య పరివ్రాజక వాక్ బ్రహ్మ, శ్రీ రాఘవేంద్ర స్వామి ఉపాసకులు డాక్టర్ ఎస్వీఎల్ఎన్ మూర్తి ఆధ్వర్యంలో అమ్మవారిని మంగళవారం శ్రీ కనకదుర్గ దేవిగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# స్థానిక ఎన్నికల నోటిఫికేషన్

- **మెదక్ కలెక్టర్ రాహుల్ రాజ్**



**మెదక్ సెప్టెంబర్ 30 (ప్రజా స్వరం) :**
ఎన్నికల నియమ నిబంధనలు పైన మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మీడియా సమావేశం కలెక్టరేట్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ

**ఎంపీటీసీ, జడ్పీటీసీల నామినేషన్స్**

**మెదక్, రామాయంపేట పరిధిలో మొదటి దశలో ఎన్నికల నిర్వహణ తేదీలు..**
అక్టోబర్ 09 న నామినేషన్స్ ప్రారంభం...
అక్టోబర్ 11 వరకు 5 సాయంత్రం వరకు నామినేషన్స్ ప్రక్రియ పూర్తి...
అక్టోబర్ 12 న నామినేషన్స్ పరిశీలన..
అక్టోబర్ 13 న అప్పీల్స్...
అక్టోబర్ 15 న నామినేషన్స్ ఉపసంహరణ...
అదే రోజు తుది జాబితా విడుదల...
అక్టోబర్ 23 న ఎన్నికల పోలింగ్....
నవంబర్ 11 న ఎన్నికల కౌంటింగ్ అదే రోజు ఫలితాల విడుదల చేయనున్నట్లు తెలిపారు.

**నర్సాపూర్, తూప్రాన్ పరిధిలోని రెండవ దశ ఎన్నికల నిర్వహణ తేదీలు...**
అక్టోబర్ 13 న నామినేషన్ ప్రక్రియ ప్రారంభం...
అక్టోబర్ 15 న నామినేషన్ చివరి తేదీ...
అక్టోబర్ 16 న నామినేషన్స్ పరిశీలన..
అక్టోబర్ 19 న నామినేషన్స్ ఉపసంహరణ.
అదే రోజు తుది జాబితా విడుదల...
అక్టోబర్ 27 న ఎన్నికల పోలింగ్
నవంబర్ 11 న ఓట్ల లెక్కింపు, ఫలితాల విడుదల చేయనున్నట్లు తెలిపారు.

**సర్పంచ్ ల ఎన్నికలు..**
**మొదటి దశలో ఎన్నికల ప్రక్రియ..**
**మెదక్, రామాయంపేట పరిధిలో మొదటి దశలో ఎన్నికల నిర్వహణ తేదీలు..**
గ్రామపంచాయతీ బ్యాలెట్ పేపర్ అన్ని కూడా సిద్ధం చేయడం జరిగింది.
అక్టోబర్ 21 న నామినేషన్స్ ప్రక్రియ ప్రారంభం...
అక్టోబర్ 23 న నామినేషన్ చివరి తేదీ..
అక్టోబర్ 24 న నామినేషన్ పరిశీలన...
అక్టోబర్ 27 న నామినేషన్ ఉపసంహరణ..
తుది జాబితా విడుదల
నవంబర్ 04 న ఎన్నికల పోలింగ్,
ఓట్ల లెక్కింపు... ఫలితాల విడుదల..

**రెండవ దశ లో ఎన్నికల ప్రకియ..**
**నర్సాపూర్, తూప్రాన్ పరిధిలోని రెండవ దశ ఎన్నికల నిర్వహణ తేదీలు...**
అక్టోబర్ 25 న నామినేషన్స్ ప్రక్రియ ప్రారంభం..
అక్టోబర్ 27 న నామినేషన్స్ చివరి తేదీ..
అక్టోబర్ 28 న నామినేషన్స్ పరిశీలన...
అక్టోబర్ 31 న నామినేషన్స్ ఉపసంహరణ.,
తుది జాబితా విడుదల..
నవంబర్ 08 న ఎన్నికల పోలింగ్..
ఓట్ల లెక్కింపు.. ఫలితాల విడుదల చేయనున్నట్లు తెలిపారు.

### ఎన్నికల నియమాలు

సాధారణ ఎన్నికల్లో ఉన్నట్లుగానే ఈ స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని కూడా నియమ నిబంధనలు ఉంటాయని అన్నారు. ఎన్నికలు లేని ప్రాంతాలు మున్సిపల్ పరిధిలో ఎక్కడ ఎన్నికల నియమావళి ఉండదని స్పష్టం చేశారు. రాజకీయ పార్టీ నేతలు అందరూ కూడా అనుమతి తీసుకుని ప్రచారం చేయాలన్నారు. ప్రచారం సంబంధించిన పూర్తి సమాచారం ఇవ్వాల్సి ఉంటుందని 3 రోజుల ముందే అనుమతుల కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఎక్కడ ఎవరైనా డబ్బులు పంచుతున్న తెలిస్తే వారిపై ఎన్నికల నియమావళి ప్రకారం చర్యలు తీసుకుంటామని అన్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ప్రజలు 50 వేల కు మించి ఎవరైనా తీసుకుని వెళ్తే సంబంధించిన పత్రాలను వెంట పెట్టుకోవాలని, ప్రజలు కూడా ఇందుకు సహకరించాలన్నారు. ఎక్కువ మొత్తం లో డబ్బులు తీసుకుని వెళ్తే సీజ్ చేసి ట్రెజరీ లో జమ చేయడం జరుగుతుందనీ అన్నారు. ఎన్నికల ఉపయోగించే డబ్బు అని నిరూపించబడితే కేస్ నమోదు చేయడం జరుగుతుందనీ అన్నారు. ఎవరైనా టీవీ, పేపర్ యాడ్స్ వేస్తే ముందే ఎంసిఎంసి అనుమతి తీసుకోవాలన్నారు. పేపర్ లో పంప్లేట్స్ పెట్టీ ఇస్తే కూడా వారిపై కూడా కేసులు నమోదు చేయడం జరుగుతుందని అన్నారు. పొలిటికల్ పంప్లేట్స్ ప్రింట్ చేసే వారు ప్రింటర్స్ యజమానులు కూడా ముందు ఎంసిఎంసి అనుమతి తప్పని సరి ప్రచురించే ముందు వారి పూర్తి వివరాలు తెలుసుకోవాలని అన్నారు. ఒక పార్టీ కి ఓటు వేయాలని న్యూస్ పేపర్ లో కూడా వేయొద్దని అలవేయాలనుకుంటే ఎంసిఎంసి అనుమతి తీసుకోవాలని అన్నారు. ఎన్నికల ప్రచారం లో వ్యక్తిగతంగా దూషించడం, కుల, మతపరమైన విద్వేషాలను రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తే కూడా చర్యలు తప్పవని హెచ్చరించారు. రాజకీయ నేతలు అనుమతులు ఎంపిడివో, ఆర్డీవో స్థాయిలో, కలెక్టర్ స్థాయిలో అనుమతులు తీసుకోవాల్సి ఉంటుందనీ అన్నారు. అనుమతి లేకుండా ప్రైవేట్ వ్యక్తుల ఆస్తుల పై పోస్టర్స్, జెండాలు, ఫ్లెక్స్ లు ఏర్పాటు చేయొద్దని అన్నారు.

# రైతుల అభ్యున్నతే సొసైటీ లక్ష్యం

- **రైతుల చేతుల్లోనే సొసైటీ భవిష్యత్**
- **మొండిపడిన పాతబకాయి రుణాలకు వడ్డీలో 25% మాఫీ**
- **ఎఫ్ఎస్‌సీఎస్ ఛైర్మన్ ద్యావరి విష్ణువర్ధన్ రెడ్డి**




**పెద్దేముల్, సెప్టెంబర్ 30(ప్రజాస్వరం):**
రైతుల అభ్యున్నతియే సొసైటీ ప్రధాన లక్ష్యమని ఎఫ్ఎస్‌సీఎస్ ఛైర్మన్ ద్యావరి విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని సొసైటీ కార్యాలయంలో 49వ సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. రైతులు సహకార సంఘంలో తీసుకున్న రుణాలను సకాలంలో సకాలంలో చెల్లించి సంఘ అభివృద్ధికి తోడ్పడాలని తెలిపారు. సొసైటీ ప్రస్తుతం లాభాల బాటల్లో నడుస్తుందని చెప్పారు. సొసైటీ పరిధిలో మొత్తం 516 మంది రుణమాఫీకి అర్హులు ఉండగా, అందులో 377 మందికి రుణమాఫీ వర్తించిందని, మరో 139 మందికి ప్రభుత్వం నుంచి రుణమాఫీ రావాల్సి ఉందని చెప్పారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ధరణిలో మార్టిగేజ్ అయితేనే సంఘ సభ్యలకు రుణాలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. సొసైటీలో ఆన్‌లైన్ విధానం లేకపోవడం వల్ల ప్రస్తుతానికి కొత్త, పాత పట్టాదారు పాస్ పుస్తకాలు పెట్టుకొని రుణాలు ఇవ్వడం జరుగుతుందని వెల్లడించారు. అసైన్డ్ భూములకు ఎట్టిపరిస్థితుల్లోనూ రుణాలు ఇవ్వమని స్పష్టం చేశారు. రైతులు ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి 85% నుంచి 90% వరకు రెన్యువల్ చేసుకోవాలని, తద్వారానే సొసైటీ లాభాల్లో ఉంటుందని రైతులకు సూచించారు. సొసైటీలో కంప్యూటరైజ్డ్ సేవలు అందించేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని చెప్పారు. రానున్న రెండు, మూడు నెలల్లో సొసైటీలో సేవలన్ని ఆన్‌లైన్ విధానం అందుబాటులోకి తెస్తామని తెలిపారు. రైతుల సౌలభ్యం కోసమే సంఘాన్ని ఏర్పాటు చేశారన్నారు. ప్రతి ఒక్కరు సంఘంలో రుణాలు తీసుకొని సకాలంలో చెల్లించాలని, తద్వారా సొసైటీ మరింత లాభాల్లో దూసుకెళ్తుందని చెప్పారు. సొసైటీ పరిధిలో రుణాలు పొందలేని అసైన్డ్ భూముల రైతులు సొసైటీలో ఎన్‌ఓసీ ప్రతిని తీసుకొని ఇతర బ్యాంకుల్లో రుణాలు పొందవచ్చని సూచించారు. రైతుల అభీష్టం మేరకు ఇకమీదట యూరియాను త్వరలో క్లస్టర్ల వారిగా రైతువేదికల్లో అందించేందుకు ఉన్నతాధికారులకు నివేదిస్తామని చెప్పారు. సొసైటీని లాభాల బాటలో నడిపేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తాండూరు ఎస్‌బీఐ ఏడీబీ బ్యాంక్ మేనేజర్ సంగారెడ్డి, సీఈఓ మురళీధర్ గౌడ్, డైరెక్టర్లు రవిశంకర్, దస్తప్ప, గోపాల్, రైతులు ప్రకాశం, ఉపేందర్ రావు, కిషన్ రావు, డబ్బుల నర్సింహులు, సొసైటీ సిబ్బంది బి.పెంటయ్య, ప్రవీణ్, ఫయాజ్ పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలి

- **కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను ఎండగట్టాలి**
- **స్థానిక ఎన్నికలపై పెద్దేముల్ మండల నాయకులతో సమావేశం**
- **మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి**

**పెద్దేముల్, సెప్టెంబర్ 30(ప్రజాస్వరం):**
స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి అన్నారు. మంగళవారం పెద్దేముల్ మండల నాయకులతో క్యాంపు కార్యాలయంలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు. పార్టీ శ్రేణులు కలిసికట్టుగా పనిచేసి బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించే బాధ్యత తీసుకోవాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో వ్యూహాత్మకంగా అడుగులు వేయాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలు, 420 హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాలు కైవసం చేసుకునేందుకు నాయకులు, కార్యకర్తలు సమర్థవంతంగా పనిచేయాలన్నారు. ఈ సమావేశంలో నాయకులు రమేష్, రవి, వీరప్ప, హైదర్, సంతోశ్, చంద్రయ్య, గోవర్ధన్, తదితరులు పాల్గొన్నారు.



# స్థానిక సమరంతో సందడిగా పల్లెలు



- స్థానికంలో పాగా వేయడానికి ఎవరికి వారే వ్యూహరచనలు
- అధికార పార్టీ నుండి పోటీ చేస్తే గెలుపు తథ్యం అనుకుంటున్న ఆశావాహులు
- మండల అధ్యక్షులే లక్ష్యం అంటున్న అధికార,ప్రతిపక్ష పార్టీలు

**మిర్యాలగూడ, (ప్రజాస్వరం ) :** స్థానిక ఎన్నికల నిర్వహణ కోసం సోమవారం రాష్ట్ర ఎన్నికల అధికారి నోటిఫికేషన్ ప్రకటించడంతో మిర్యాలగూడ నియోజకవర్గంలోని పల్లెలలో సందడి వాతావరణం నెలకొంది.మొదటగ ఎంపిటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు నిర్వహిస్తామని అధికారులు ప్రకటించడంతో పోటీపై ఆసక్తి కనబరుస్తున్న గ్రామస్థాయి ఆశావాపులు నియోజకవర్గ నాయకుల దగ్గర పైరవులు మొదలుపెట్టారని తెలుస్తుంది. నియోజకవర్గ వ్యాప్తంగా స్థానిక సమరంలో ఎలాగైన పాగా వెయ్యాలని అధికార మరియు ప్రతిపక్ష పార్టీలు ఎవరికి వారే వ్యూహరచనలు చేస్తున్నాయి. పోయిన ఎంపీటీసీ,జడ్పీటీసీ ఎన్నికలలో నియోజకవర్గంలోని ఐదు మండలాలకు గాను నాలుగు మండలాలను అప్పటి అధికార బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులను కైవసం చేసుకున్నారు.అదేదోరనిలో ఇప్పుడు రాష్ట్రంలో అధికారంలో ఉన్నటువంటి కాంగ్రెస్ పార్టీ ఎలాగైనా మండల అధ్యక్షులను సొంతం చేసుకోవాలని బలమైన గెలిచే అభ్యర్థులను వడపోస్తున్నట్టు సమాచారం.ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల తదనంతరం వెను వెంటనే సర్పంచ్ ఎన్నికలు కూడా ఉండడంతో వాటిపై కూడా పార్టీలు రిజర్ వేశాయి. గ్రామాలలో ఈసారి స్వతంత్ర అభ్యర్థులు కూడా భారీగానే నామినేషన్ వేస్తారని అక్కడక్కడ వినికిడి.ఏది ఏమైనా కానీ అక్టోబర్ రెండు దసరా వెళ్లిన రెండు నెలలు మాత్రం గ్రామాలలో ఎన్నికల పండగ వాతావరణం నెలకొంటుందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.




## ఉత్తమ ఉపాధ్యాయుడికి సన్మానం

**మంథని/పెద్దపల్లి,సెప్టెంబర్30(ప్రజా స్వరం):** మంథని మండలం మైదుపల్లి గ్రామానికి చెందిన వ్యాయామ ఉపాధ్యాయుడు డాక్టర్ వేల్పుల సురేందర్ పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయుడు అవార్డును స్వీకరించిన సందర్భంగా మంగళవారం మంథని పట్టణంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆయనకు పూలమాలవేసి శాలువతో ఘనంగా సన్మానం నిర్వహించారు. డాక్టర్ సురేందర్ వ్యాయామ విద్యలో డాక్టరేట్ పూర్తి చేసి 15 సంవత్సరాలుగా ఉపాధ్యాయ వృత్తిలో పనిచేస్తూ అనేకమంది విద్యార్థులను రాష్ట్ర,జాతీయ స్థాయికి తీర్చిదిద్దారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ వేల్పుల గట్టయ్య, బూడిద గణేష్, ఆర్ల సందీప్, సురేష్, మంథని లింగయ్య, బూడిద తిరుపతి, బావు రవి, రాజేశం, గుడ్ల గురువేష్, వేల్పుల సతీష్, వేల్పుల సిద్ధార్థ తదితరులు పాల్గొన్నారు.




## ఎన్నికలు పూర్తయ్యే వరకు కోడ్

- పెద్దపల్లి కలెక్టర్ శ్రీ హర్ష

**పెద్దపల్లి,సెప్టెంబర్30(ప్రజా స్వరం) :** మాడల్ కోడ్ పంచాయితీ ఎన్నికలు పూర్తి అయ్యే వరకు ఉంటుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.మంగళవారం జిల్లాలోని అన్ని రాజకీయ పార్టీ నాయకులతో కలెక్టరేట్లో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ పంచాయతీ ఎన్నికలు పూర్తయ్యే వరకు మాడల్ కోడ్ అమలులో ఉంటుందని,ఫేజ్ 2 ,ఫేజ్ 3 లో మాత్రమే ఎన్నికలు జరుగుతాయని,ఫేజ్ 1లో ఎన్నికలు జరగవని,అభ్యర్థులు ఏమైనా ప్రకటనలు ఇవ్వాలనుకుంటే సంబంధిత ఆర్డీవోల దగ్గర అనుమతి పొందాలని,ఏమైనా సమస్యలు ఉంటే మండల స్థాయిలో ఎం.పీ.డీ.వో.లను, జిల్లాస్థాయిలో జడ్పీ.సీ.ఈ.ఓ,డి.పి.ఓ.లను సంప్రదించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జె.డ్పి సీ.ఈ.ఓ.నరేందర్,డి.పి.ఓ. వీర బుచ్చయ్య,అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వం పంట నష్ట పరిహారం అందించాలి

- బీఆర్ఎస్ నాయకుడు పిల్లి సత్యనారాయణ

**మంథని/ పెద్దపల్లి, (ప్రజా స్వరం) :** మంథని పట్టణంలోని గోదావరితీరంలో నీట మునిగిన పంట పొలాలకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే 25 వేలు నష్టపరిహారం చెల్లించాలని బీఆర్ఎస్ నాయకుడు పిల్లి సత్యనారాయణ డిమాండ్ చేశారు.రెండు మూడు రోజులుగా కురిసిన భారీ వర్షాలకు మంథని పట్టణంలోని పోచమ్మ వాడకు చెందిన రైతుల పంట పొలాలు నీట మునిగాయని వెంటనే వ్యవసాయ అధికారులు పర్యవేక్షించి పూర్తి నివేదిక ప్రభుత్వానికి అందించాలని ఆయన కోరారు.వరి పంట పొట్టకు వచ్చి ఉండడంతో మునిగిన పంట పొలాలు పూర్తిగా దెబ్బతిన్నాయని ఆయన తెలిపారు.రైతులకు న్యాయం చేసే దిశగా రాష్ట్ర శాసనసభ వ్యవహారాల శాఖ ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు వెంటనే స్పందించి ఎకరాకు రూ.25 వేల రూపాయలు నష్టపరిహారం అందించాలని ఆయన కోరారు.దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెంటనే స్పందించి నష్టపోయిన రైతులకు రూ. 25 వేల రూపాయలు సహాయం అందించాలని పిల్లి సత్యనారాయణ కోరారు. వారి వెంట రైతులు కోరెడ్డి శ్రీను,రావుల గట్టయ్య,బాపు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీదే విజయం



- పైలెట్ రోహిత్ రెడ్డి

**తాండూరు, సెప్టెంబర్ 30(ప్రజా స్వరం):** వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలోని తన క్యాంపు కార్యాలయంలో మంగళ వారం తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి నియోజకవర్గ పరిధిలోని తాండూరు, బషీరాబాద్, యాలాల, పెద్దేముల్, కోటపల్లి మండలాల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై బీఆర్ఎస్ పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. అత్యధిక స్థానాలు సొంతం చేసుకుని సత్తా చాటుతాం.. మళ్లీ అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ పార్టీనే.. ప్రజలు కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారు.. ఆరు గ్యారెంటీలు, 420 హామీలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేసింది.. బీఆర్ఎస్ శ్రేణులు 'బాకీ కార్డు' ఇంటి ఇంటికి వెళ్లి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు



ప్రజలకు తెలిపాలి.. ఎన్నికల్లో యువతకు ప్రాధాన్యం.. ఎంపీటీసీ స్థానం పరిధిలో ముఖ్య మండల నాయకులతో కమిటీలు మరియు తాండూరు పట్టణ నాయకులకు ఇంచార్జీ బాధ్యతలు.. పార్టీ శ్రేణులు కలిసికట్టుగా పనిచేయాలన్నారు.

# దౌల్తాబాద్‌లో ఘనంగా శరన్నవరాత్రి ఉత్సవాలు

- **సిద్ధి ధాత్రి దేవి హోమం ఘనంగా**

**దౌల్తాబాద్, సెప్టెంబర్ 30 (ప్రజా స్వరం) :**



మండల కేంద్రమైన దౌల్తాబాద్‌లో శరణ్య నవరాత్రి ఉత్సవాలు ఆధ్యాత్మిక వాతావరణంలో భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. లాల్ బహదూర్ శాస్త్రి చౌరస్తాలో ఏర్పాటు చేసిన మండపంలో మంగళవారం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండప సభ్యుల ఆధ్వర్యంలో గణపతి హోమం ఘనంగా నిర్వహించబడింది. పవిత్ర మంత్రోచ్చారణలతో అగ్ని హవనాలు సమర్పించగా, సమస్త పరిసరాలు ఆధ్యాత్మికతతో మారుమోగాయి. భక్తులు పెద్ద సంఖ్యలో కుటుంబ సమేతంగా విచ్చేసి అమ్మవారి కృప కోసం ప్రార్థనలు చేశారు. మహిళలు సంప్రదాయ వస్త్రధారణలో పాల్గొని కుంకుమార్చన నిర్వహించగా, యువతులు భక్తిగీతాలు ఆలపించారు. పిల్లల నుండి పెద్దల వరకు అందరూ ఈ ఉత్సవ వాతావరణంలో మునిగిపోయారు.

**సిద్ధిధాత్రి దేవి అవతారం – విశిష్టత**

శరణ్య నవరాత్రి ఉత్సవాల తొమ్మిదవ రోజు అమ్మవారు సిద్ధిధాత్రి దేవి అవతారంలో దర్శనం ఇస్తారు. పురాణాల ప్రకారం, సిద్ధిధాత్రి అమ్మవారు భక్తులకు అష్టసిద్ధులు (అణిమ, మహిమ, లఘిమ, గరిమ, ప్రాప్తి, ప్రాకామ్య, ఈశత్వ, వశత్వ)ను ప్రసాదించే శక్తి స్వరూపిణి. ఆమె ఆరాధనతో భక్తులు శక్తి, ఐశ్వర్యం, ఆధ్యాత్మిక జ్ఞానం పొందుతారని విశ్వాసం. కుబేరుడు, ఇంద్రుడు, సూర్యుడు వంటి దేవతలు కూడా సిద్ధిధాత్రి దేవిని ఆరాధించి అనేక వరాలను పొందినట్లు పురాణాల్లో ప్రస్తావన ఉంది. ఈ అవతారాన్ని ఆరాధించడం వలన అజ్ఞానం తొలగిపోతుందని, మనసుకు శాంతి లభిస్తుందని పండితులు వివరించారు.

**గ్రామం అంతా ఆధ్యాత్మిక శోభ**

తొమ్మిదవ రోజు సందర్భంగా ఆలయాన్ని పూలతో, విద్యుత్ దీపాలతో అలంకరించారు. హోమ సమయంలో పూజారుల మంత్రోచ్చారణలు, భక్తుల నినాదాలతో వాతావరణం మంత్ర ముగ్ధంగా మారింది. గ్రామ పెద్దలు, యువత, మహిళలు సమానంగా పాల్గొని ఉత్సవానికి వైభవాన్ని చేకూర్చారు. దేవాలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ – "సిద్ధిధాత్రి అమ్మవారి ఆరాధనతో సకల శ్రేయోభిలాషలు కలుగుతాయి. ఈరోజు నిర్వహించిన హోమం ద్వారా గ్రామంలో శాంతి, సౌభాగ్యం, ఐక్యత నెలకొనాలని ప్రార్థిస్తున్నాం" అని తెలిపారు. ఇలా దౌల్తాబాద్‌లో తొమ్మిదవ రోజు ఉత్సవాలు హోమం, ప్రత్యేక పూజలు, భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడి, గ్రామం అంతా ఆధ్యాత్మిక శోభతో కళకళలాడింది. భక్తులు అమ్మవారి సిద్ధిధాత్రి రూప దర్శనంతో ఆనందభరితులయ్యారు. ఈ హోమంలో పాల్గొన్నవారు



# చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక విజయదశమి

## పోలీస్ శాఖలో దసరా శోభ



**వికారాబాద్, సెప్టెంబర్ 30(ప్రజా స్వరం):**

జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో ఆయుధ పూజ మరియు వాహన పూజలో జిల్లా ఎస్పి కె ,నారాయణ రెడ్డి పాల్గొన్నారు. దేశవ్యాప్తంగా ప్రజలు తమ వృత్తికి సంబంధించిన పరికరాలకు కృతజ్ఞతలు తెలుపుతూ ఆయుధ పూజను నిర్వహిస్తారు. ఈ సంప్రదాయాన్ని అనుసరిస్తూ, పోలీస్ శాఖ కూడా అత్యంత భక్తి శ్రద్ధలతో ఈ వేడుకను జరుపుకుంది. శాంతిభద్రతల పరిరక్షణలో నిత్యం అప్రమత్తంగా ఉండే పోలీసులు, తమ విధి నిర్వహణలో ఉపయోగించే ఆయుధాలను, వాహనాలను దైవస్వరూపంగా భావించి ప్రత్యేక పూజలు చేస్తారు. ఈ పూజల ద్వారా వాటి పట్ల తమ కృతజ్ఞతను చాటుకుంటారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పి మాట్లాడుతూ ఈ పూజలు సిబ్బందిలో నూతనోత్సాహాన్ని నింపుతాయని, విధి నిర్వహణలో మరింత అంకితభావంతో పనిచేయడానికి స్ఫూర్తినిస్తాయని పేర్కొన్నారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక అయిన విజయదశమి, ప్రజలందరి జీవితాల్లో సుఖసంతోషాలు నింపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం, పోలీస్ సిబ్బంది మధ్య ఐక్యతను మరియు ఆధ్యాత్మిక భావనను పెంపొందిస్తుందని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో అదనపు జిల్లా ఎస్పి .బి రాములు నాయక్ .ఏఆర్ డిఎస్పి యు వీరేశ్ ,ఆర్ఐ డేవిడ్ విజయ్ కుమార్ , ఆర్ ఐ అంజద్ పాషా , శ్రీశైలం , ఆర్ఎస్ఐ లు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

**జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో బతుకమ్మ సంబరాలు**

తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీక అయిన బతుకమ్మ పండుగ సందర్భంగా జిల్లా ఎస్పి కె ,నారాయణ రెడ్డి కుటుంబ సమేతంగా పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు,జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ ప్రాంగణంలో సమావేశమైన అధికారులు, సిబ్బంది మరియు వారి కుటుంబ సభ్యులందరికీ నిరంతరం శాంతి భద్రతల పరిరక్షణలో నిమగ్నమయ్యే పోలీసులు , ఇలా కుటుంబ సమేతంగా మన సంస్కృతిని చాటే ఈ వేడుకలో పాల్గొనడం ఎంతో సంతోషాన్ని కలిగిస్తోంది అని అన్నారు . ఈ పూల పండుగ మీ అందరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని మన స్ఫూర్తిగా కోరుతున్నాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు జిల్లా ఎస్పి శ్రీ .బి రాములు నాయక్ ,.వికారాబాద్ డిఎస్పి ,.శ్రీనివాస్ రెడ్డి ఉమెన్ పోలీసు స్టేషన్ ఇన్స్పెక్టర్ సరోజ గల, వికారాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ బీమ్ కుమార్, ఆర్ ఐ లు జిల్లాలోని ఉమెన్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



# పకడ్బందీగా ఎన్నికల నిర్వహణ

- **పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**
- **స్థానిక సంస్థల ఎన్నికలపై పత్రిక సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్**

**పెద్దపల్లి,సెప్టెంబర్30(ప్రజా స్వరం):**

పెద్దపల్లి జిల్లాలో స్థానిక సంస్థలు (గ్రామ పంచాయతీలు,ఎంపిటిసి,జడ్పిటిసి) ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం సంసిద్ధంగా ఉందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ పై పత్రికా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా తాను మాట్లాడుతూ రాష్ట్రంలో ఎంపీటీసీ జడ్పిటిసి స్థానిక సంస్థలను రెండు విడతలలో మరియు గ్రామ పంచాయతీ ఎన్నికలు రెండు విడతలలో నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ షెడ్యూల్ విడుదల చేసిందని,అదే ప్రకారం పెద్దపల్లి జిల్లాలో ఎన్నికలు జరుగుతాయని అన్నారు.జిల్లాలో ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైనందున గ్రామీణ ప్రాంతాల్లో ఎం.సి.సి కోడ్ అమలు కావడం జరుగుతుందని అన్నారు.పెద్దపల్లి జిల్లాలో మొత్తం 13 మండలాల్లో 263 గ్రామ పంచాయతీలు,2432 వార్డులు,జిల్లా వ్యాప్తంగా 2432 గ్రామ పంచాయతీ పోలింగ్ స్టేషన్లు,273 పోలింగ్ లోకేషన్స్ ఏర్పాటు చేశారని తెలిపారు.ఓటర్ల వివరాల ప్రకారం పురుషులు 198728,మహిళలు 205439,ఇతరులు 14 మంది కలిపి మొత్తం 404181 మందికి ఓటు ఇవ్వడానికి అవకాశం ఉందని,ప్రతి విడతలో మండలాల వారీగా గ్రూప్ పంచాయతీ ,ఎంపీటీసీ,జెడ్పీటీసీ ఎన్నికల షెడ్యూల్ కు అనుగుణంగా నామినేషన్,పరిశీలన, పోలింగ్ తేదీలు నిర్ణయించామని అన్నారు. స్థానిక సంస్థ ఎన్నికలకు సరిపడా ఏర్పాట్లు ,ఇంచార్జి నియామకాలు,బ్యాలట్ బాక్స్‌లు ,పోలింగ్ బూత్‌లు,పార్టీ ప్రతినిధులతో సంప్రదింపులు,షెడ్యూల్ వివరాల అనుసరణ తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. అన్ని పార్టీల ప్రతినిధులు,ఎన్నికల అధికారులతో పాటు స్థానిక నాయకులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.ఎన్నికలు పారదర్శకంగా,నియమాల ప్రకారం ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు జిల్లా ఎన్నికల యంత్రాంగం సన్నద్ధంగా ఉందని అన్నారు.పోలింగ్ కేంద్రాలను పంచాయతీ కార్యదర్శులు పరిశీలించి ఎన్నికల నిర్వహణకు అవసరమైన వసతులు ఉన్నాయో లేదో చెక్ చేస్తున్నారని,పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ ద్వారా విధులు కేటాయిస్తామని అన్నారు.మండల కేంద్రాలలో నామినేషన్ స్వీకరణ కోసం అవసరమైన



ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు.నామినేషన్ల స్క్రూటినీ,ఉపసంహరణ,గుర్తుల కేటాయింపు ప్రక్రియ పై సిబ్బందికి శిక్షణ అందిస్తామని తెలిపారు.పోలింగ్ రోజు పాటించాల్సిన నిబంధనల విధులపై అధికారులకు ముందుగానే సమగ్ర అవగాహన కలిగి ఉండాలని అన్నారు.పోటీలో ఉండే అభ్యర్థులు ఫైనల్ అయిన తర్వాత బ్యాలెట్ పేపర్ల ముద్రణ పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమించాలని కలెక్టర్ ఆదేశించారు.ఎన్నికల నిర్వహణకు అవసరమైన వాహనాలను ముందుగానే సిద్ధం చేసుకుంటున్నట్లు తెలిపారు.డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల వద్ద అవసరమైన ఏర్పాట్లు చేసేందుకు ఒక నోడల్ అధికారి నియమించాలని అన్నారు. జిల్లాలో ఎక్కడ కూడా రిపోల్ జరగకుండా పటిష్ట ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. అనంతరం పాత్రికేయులకు ఉన్న వివిధ సందేహాలను కలెక్టర్ నివృత్తి చేశారు.ఈ సమావేశములో నరేందర్,సీఈఓ జడ్పీ మరియు వీర బుచ్చయ్య డీపీఓ తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్‌ను కలిసిన గ్రూప్–1 ఉద్యోగి

**పెద్దపల్లి, సెప్టెంబర్ 30 (ప్రజా స్వరం) :**

పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ను ఇటీవలె నియమితులైన గ్రూప్ 1 ఉద్యోగి ముత్యాల రాజశేఖర్ మర్యాదపూర్వకంగా కలిశారు.సెప్టెంబర్ 25న విడుదలైన గ్రూప్ 1ఫలితాలలో సిద్దిపేట జిల్లా కొండపాక మండలం శిరసానగండ్ల గ్రామానికి చెందిన ఎం.రాజశేఖర్ 447.5 మార్కులతో 683 వ ర్యాంక్ రావడంతో పెద్దపల్లి జిల్లా ఉపాధి కల్పనాధికారి గా ఎంపిక అయ్యారు.సెప్టెంబర్ 27న ముఖ్యమంత్రి చేతుల మీదుగా అపాయింట్మెంట్ ఆర్డర్స్ తీసుకున్న తర్వాత మంగళవారం కలెక్టరేట్ లోని ఛాంబర్ లో కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసి జిల్లా ఉపాధి కల్పనాధికారి గా బాధ్యతలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధి కల్పనాధికారి తిరుపతిరావు,తదితరులు పాల్గొన్నారు.



# ఉత్తమ బతుకమ్మలకు చీరలు బహుమతి

**గోదావరిఖని/ పెద్దపల్లి, (ప్రజా స్వరం):**

సద్దుల బతుకమ్మను పురస్కరించుకొని సోమవారం రాత్రి రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 25వ డివిజన్ చంద్రబాబు కాలనీలో బతుకమ్మ సంబరాల వేడుకలు ఘనంగా నిర్వహించారు.వేడుకల్లో ఉత్తమ బతుకమ్మలకు ఆడపిల్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫౌండేషన్ అధ్యక్షురాలు పెద్దింటి సుజాత మల్లేష్ చీరలను బహుమతిగా అందించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ సంస్కృతి సాంప్రదాయాలకు నిర్వచనం తెలిపేదే బతుకమ్మ పండుగ అన్నారు.సద్దుల బతుకమ్మ పురస్కరించుకొని ఆడబిడ్డలు వివిధ పూలతో అలంకరించుకున్న బతుకమ్మలను ఒకచోట చేర్చుకొని చిన్న పెద్ద తేడా లేకుండా బతుకమ్మ పండుగ ను ఆనందోత్సవాల మధ్య జరుపుకోవడం జరుగుతుంది అన్నారు.ఈ బతుకమ్మ వేడుకల్లో ఆకర్షణీయంగా అలంకారం గా పేర్చిన బతుకమ్మలకు ప్రథమ,ద్వితీయ, తృతీయ బహుమతులను మహిళలకు అందించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పెద్దింటి మల్లేష్,వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఫౌండర్ అండ్ చైర్మన్ లయన్ డాక్టర్ సురభి శ్రీధర్ తో



పాటు బర్ల రవి,పురోహితులు జగదీశ్వర్, సప్తగిరి,లక్ష్మి,నాగమణి,సౌజన్య,దేవి తదితరులు పాల్గొన్నారు.

# శేష జీవితాన్ని కుటుంబంతో ఆనందంగా గడపాలి

- అడిషనల్ డిసిపి అడ్మిన్ శ్రీనివాస్
- పదవీ విరమణ పొందిన అధికారులను సన్మానించి,జ్ఞాపికలు అందజేత



రామగుండం/ పెద్దపల్లి, సెప్టెంబర్ 30 (ప్రజా స్వరం):

పోలీస్ శాఖలో సుదీర్ఘ కాలం పాటు విధులు నిర్వర్తించి పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులను మంగళవారం రామగుండం పోలీస్ కమీషనర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పదవీ విరమణ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి అడ్మిన్ శ్రీనివాస్ పాల్గొని పదవీ విరమణ పొందుతున్న నలుగురు పోలీసు అధికారులకు వారి కుటుంబ సభ్యులతో కలిసి శాలువా పూలమాలతో సత్కరించి జ్ఞాపిక అందచేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా అడిషనల్ డిసిపి అడ్మిన్ మాట్లాడుతూ గతంలో పోలీసు వ్యవస్థ అత్యంత క్లిష్ట పరిస్థితులలో సంఘ విద్రోహశక్తులతో పోరాడి కీలకంగా విధులను నిర్వర్తించి ప్రస్తుతం పోలీసు వ్యవస్థ ప్రశాంతంగా ఉండడానికి గల కారణమైన అధికారులకు,సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు.సుదీర్ఘ కాలం పాటు పోలీసు వ్యవస్థను సేవలందించి పదవీ విరమణ పొందుతున్నందుకు ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలకు పోలీసులు సక్రమంగా విధులను నిర్వర్తించడానికి కుటుంబ సభ్యుల ప్రోత్సాహం ఎంతగానో ఉంటుందని వారి తోడ్పాటు వల్లనే విధులను నిర్వర్తించి ఉన్నత స్థానాలకు ఎదగగలరని తెలియజేశారు.పదవి విరమణ చేసిన మీరు ఇకపై కుటుంబ సభ్యులతో తమ శేష జీవితాన్ని ఆయురారోగ్యాలతో,సుఖసంతోషాలతో ఆనందంగా గడపాలని సూచించారు. తమ ఆరోగ్యాల పట్ల తగు జాగ్రత్తలను తీసుకోవాలని కోరారు.ఎటువంటి అవసరం ఉన్న కమీషనరేట్ పోలీసు వ్యవస్థ ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని హామీ ఇచ్చారు.పదవి విరమణ పొందిన అధికారులను ప్రభుత్వ వాహనంలో ఇంటి వరకు సాగానంపారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ శ్రీనివాస్,ఏఓ శ్రీనివాస్,ఐటీ కోర్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్ గౌడ్,రిజర్వ్ ఇన్స్పెక్టర్ లు దామోదర్,శ్రీనివాస్,వామన మూర్తి,మల్లేషం,సూపరింటెండెంట్ లు ఇంద్ర సేనా రెడ్డి,సందీప్,సిసి హరీష్,రామగుండం పోలీస్ కమీషనరేట్ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు బోర్లకుంట పోచలింగం,స్వామి,పదవి విరమణ అధికారుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# గాయత్రి హాస్పిటల్ ఆధ్వర్యంలో అన్నదానం

మనోహరబాద్ ( ప్రజాస్వరం ) :

శ్రీశ్రీశ్రీ వనదుర్గ కాలకంటి బంగారమ్మ ఆలయం వద్ద దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం శ్రీ గాయత్రి హాస్పిటల్ వారు రమేష్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం జరిగింది. దేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పరికి బండ మాజీ సర్పంచ్ పూల అర్జున్ బిజెపి నాయకులు పురం మహేశ్వర్ ముదిరాజ్, నాయకులు ఇమాంపూర్ శేఖర్ గౌడ్, దుర్గేష్, రవీందర్ రెడ్డి, దాచారం రాజు లు హాజరై పూజలు అన్నదానం కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

# నేడు దౌల్తాబాద్‌లో సద్దుల బతుకమ్మ

- కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పడాల మల్లేశం

దౌల్తాబాద్, సెప్టెంబర్ 30 (ప్రజాస్వరం):



మండల వ్యాప్తంగా జరగబోయే సద్దుల బతుకమ్మ పండుగను మహిళామూర్తులు స్వచ్ఛందంగా పాల్గొని ఘనవిజయం సాధించాలని కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకుడు పడాల మల్లేశం పిలుపునిచ్చారు. మంగళవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. సద్దుల బతుకమ్మ పండుగ తెలంగాణ సాంప్రదాయాన్ని ప్రతిబింబించే అద్భుతమైన పండుగ అని, ఈ పండుగలో స్త్రీలు, పిల్లలు, యువత ఉత్సాహంగా పాల్గొనాలని కోరారు. ప్రతి గ్రామంలో సంవత్సరం లో ఒకసారి జరిగే ఈ ఉత్సవం గ్రామాలకు ఆనందం, ఐకమత్యం తీసుకువస్తుందని ఆయన పేర్కొన్నారు.

**బతుకమ్మ పండుగ విశిష్టత**

ఈ సందర్భంగా ఆయన బతుకమ్మ పండుగ ప్రాముఖ్యతను వివరించారు. మహిళలు పూలతో చేసిన బతుకమ్మను ఆరాధిస్తూ, పల్లెల్లో పాటలతో నృత్యాలు చేస్తూ పండుగను జరుపుకోవడం మన సంస్కృతికి, సాంప్రదాయానికి జీవం పోస్తుందన్నారు. గ్రామాల్లో ఐకమత్యం పెంపొందించే ఈ వేడుకలో ప్రతి ఒక్కరు పాల్గొని పండుగ ఆనందాన్ని పంచుకోవాలని కోరారు.

**ప్రజలకు జాగ్రత్త సూచన**

మల్లేశం మరికొన్ని సూచనలు చేస్తూ – గత రెండు రోజులుగా కురిసిన పుష్కల వర్షాల కారణంగా చెరువులు, వాగులు నిండుకుండలా నిండిపోయాయని, ఈ సందర్భంలో ప్రజలు అత్యంత జాగ్రత్తగా ఉండాలని సూచించారు. చిన్నారులను, వృద్ధులను నీటి వనరుల వద్దకు పంపకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన హెచ్చరించారు.

**కాంగ్రెస్ పార్టీ కట్టుబాటు**

కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజల పక్కనే ఉంటుందని, పండుగలు, ఉత్సవాలు విజయవంతం కావడానికి అండగా నిలుస్తుందని ఆయన తెలిపారు. మహిళలు, యువత ముందుకు వచ్చి ఈ పండుగను శోభాయమానంగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు పాల్గొని బతుకమ్మ పండుగకు శుభాకాంక్షలు తెలిపారు.

# దసరా ప్రీమియర్ లీగ్ ప్రారంభం

దౌల్తాబాద్, సెప్టెంబర్ 30 (ప్రజాస్వరం) :



మండల కేంద్రమైన దౌల్తాబాద్‌లో మంగళవారం విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకొని ఫ్రీ రియర్ లీక్ టోర్నమెంట్ ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి క్రీడాభిమానులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున హాజరై ఉత్సాహాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మజీద్ హుస్సేన్ ప్రత్యేక ఆకర్షణగా క్రీడాకారులకు ఆటల కోసం అవసరమైన క్రీడా సామాగ్రి, బంతులు, బ్యాట్లు, నెట్‌లు అందించడంతో పాటు అందరికీ ప్రత్యేక ఆట దుస్తులను పంపిణీ చేశారు. క్రీడాకారులు స్నేహభావంతో, క్రమశిక్షణతో ఆడుతూ మండలానికి ఆదర్శంగా నిలవాలని ఆయన ఆకాంక్షించారు. నిర్వాహకులు మాట్లాడుతూ – క్రీడల ద్వారా యువతలో ఐకమత్యం, స్నేహభావం పెరుగుతుందని, శారీరకంగా ఆరోగ్యవంతులుగా తయారవుతారని పేర్కొన్నారు. ఈ తరహా క్రీడా పోటీలు ప్రతి గ్రామంలో జరగాలని, యువత చదువుతో పాటు క్రీడల్లోనూ ముందుకు సాగాలని సూచించారు. గ్రామ ప్రజలు మాట్లాడుతూ – విజయదశమి పండుగను పురస్కరించుకొని ఇలాంటి క్రీడా కార్యక్రమాలను నిర్వహించడం ఆనందదాయకమని, భవిష్యత్తులో ఇలాంటి పోటీలు మరింత విస్తృతంగా నిర్వహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో నిర్వాహకులు, క్రీడాభిమానులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో ప్రజలు బీఆర్ఎస్ కే పట్టం కడతారు

- కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతులు, ప్రజల సమస్యలు ఏమాత్రం పట్టించుకోవడం లేదు

వికారాబాద్, సెప్టెంబర్ 40(ప్రజా స్వరం):







వికారాబాద్ జిల్లా నవాబుపేటలో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశం మంగళ వారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా మహేశ్వరం ఎమ్మెల్యే, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి హాజరైనారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యంగా వికారాబాద్ జిల్లాలో ప్రజలు బీఆర్ఎస్ పార్టీకి పట్టం కట్టనున్నట్లు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని విమర్శించారు. అధిక వర్షాలతో వికారాబాద్ జిల్లాలో పెద్ద ఎత్తున పంట నష్టం జరిగినప్పటికీ వసాయ శాఖ అధికారులు ఇప్పటివరకు వంద నష్టం అంచనాలు రూపొందించలేదని విమర్శించారు. ప్రభుత్వం పంటలు పండించిన ప్రతి రైతుకు ప్రతి ఎకరాకు రూ. 25 వేల చొప్పున పంట నష్టపరిహారం వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. వికారాబాద్ నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తున్న స్పీకర్ గాని, కాంగ్రెస్ పార్టీ నాయకులు గానీ రైతులు, ప్రజల సమస్యలు ఏమాత్రం పట్టించుకోవడం లేదని విమర్శించారు. గతంలో ఎన్నో హామీలు ఇచ్చి ఎన్నికల్లో గెలిచిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలు రైతుల సమస్యలను పట్టించుకోకపోవడం దారుణమని విమర్శించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామాల్లో, పట్టణాల్లో తిరిగే కాంగ్రెస్ నాయకులకు ప్రజాగ్రహం తప్పదని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. బీ ఆర్ఎస్ పార్టీని వీడిన ఎమ్మెల్యేలు ప్రస్తుతం తాము ఏ పార్టీలో ఉన్నాము అన్న విషయంపై స్పష్టత ఇచ్చేందుకు కూడా అయోమయం చెందుతున్నారని విమర్శించారు. త్వరలో జరిగే ఎంపిటిసి జడ్పిటిసి ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ భారీ విజయం సాధిస్తుందని అన్నారు. వికారాబాద్ నియోజకవర్గంలో పెద్ద ఎత్తున పంట నష్టం జరిగిందని తాను గ్రామాల్లో పర్యటించిన సమయంలో రైతులు తమ కష్టాలు చెప్పుకొని భావురుమన్నారని వికారాబాద్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే మెతుకు అందం అన్నారు.

**ఎమ్మెల్యే గారు కుర్చీ కేటాయించాం కూర్చోండి**

వికారాబాద్ జిల్లా నవాబుపేటలో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశం వేదిక పైన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు నాయకులు చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య కు ఒక కుర్చీ కేటాయించారు. బీఆర్ఎస్ పార్టీ నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికైన కాలె యాదయ్య ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీలో చేరడంతో టిఆర్ఎస్ నాయకులు ఈ విధంగా ఆయనకు చురకలంటించారు. ఈ సమవేశం లో మాజీ బీసీ కమిషన్ సభ్యులు శుభ ప్రద్ పటేల్ , మాజీ కార్పొరేషన్ చైర్మన్ నాగేందర్ గౌడ్ , మాజీ జడ్పీ వైస్ చైర్మన్ విజయకుమార్ పాల్గొన్నారు.

# 'అమ్మ, నాన్న' ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనాధ పిల్లలకు పుస్తకాలు, బట్టల పంపిణీ





కొడంగల్, సెప్టెంబర్ 30 (ప్రజా స్వరం):

వికారాబాద్ జిల్లా కొడంగల్ పట్టణంలో మంగళవారం అమ్మ నాన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనాధ పిల్లలకు పుస్తకాలు పంపిణీ చేశారు. అమ్మ నాన్న ఫౌండేషన్ ప్రతినిధి ప్రవీణ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే వికారాబాద్ జిల్లా విద్యావంతుల వేదిక ప్రతినిధులు చంద్రశేఖర్ రవీందర్ గౌడ్, తదితరులు అలాగే స్థానిక వివేకానంద సేవ సమితి ప్రతినిధులు కూడా అనాధ పిల్లలు, విద్యార్థులకు పుస్తకాలు, వస్త్రాల పంపిణీకి సహకారం అందించారు. ఈ సందర్భంగా విద్యావంతుల వేదిక జిల్లా ప్రతినిధి రవీందర్ గౌడ్ అమ్మ నాన్న ఫౌండేషన్ అనాధ పిల్లల విద్య కోసం చూపిస్తున్న చొరవ ప్రశంసనీయమని అన్నారు. అమ్మ నాన్న ఫౌండేషన్ ద్వారా అనాధ శవాల దహనానికి కూడా కొనుక్కోవడం అభినందనీయమని అన్నారు . విద్యావంతుల వేదిక ద్వారా కూడా అమ్మ నాన్న ఫౌండేషన్ ఎప్పటి కార్యక్రమాలకు ఎల్లప్పుడు సహకారం అందిస్తామని అన్నారు. కొందరు ఉపాధ్యాయులు కూడా అనాధ పిల్లలను దత్తత తీసుకొని పదవ తరగతి వరకు వారికి అన్ని సౌకర్యాలు కల్పించేందుకు ముందుకు రావడం అభినందనీయమని విద్యావంతుల వేదిక ప్రతినిధి రవీందర్ గౌడ్ అన్నారు.

# గ్రామీణ క్రీడలను ప్రోత్సహించాలి

- నాయకుల మెప్పు కోసం క్రీడలు నిర్వహించద్దు
- క్రీడాకారులు ఓటమిని స్పోరిట్ గా తీసుకోవాలి
- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్




**మంథని/ పెద్దపల్లి, సెప్టెంబర్30 (ప్రజా స్వరం):**

గ్రామీణ క్రీడలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని,ఈ క్రీడల ద్వారా గ్రామాల్లో స్నేహపూరిత వాతావరణం నెలకొంటుందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు.మల్హర్ మండలం తాడిచర్ల గ్రామంలో రామిడి రవి జ్ఞాపకార్థంగా నిర్వహించిన ఓపెన్ కబడ్డీ టోర్నమెంట్‌లో విజేతలకు ఆయన బహుమతులు అందజేశారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంతంలో జన్మించిన రామిడి రవి చిన్న వయసులోనే రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం బాధాకరమన్నారు. అయితే తన మేనమామ జ్ఞాపకార్థంగా ఆయన మేనల్లుడు సుంకరి సాయి క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు.ఇన్నేండ్లుగా నాయకుల మెప్పు కోసం అనేక మంది గ్రామీణ క్రీడలు నిర్వహిస్తుంటారని, అలాంటి సంస్కృతిని విడనాడాలని,మన తల్లిదండ్రుల పేరుతో వారి జ్ఞాపకార్థంగా క్రీడాపోటీలు నిర్వహిస్తే బాగుంటుందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు.క్రీడా పోటీల్లో గెలుపు ఓటమిలు సహజమని,ఓటమిని ఒక స్పిరిట్‌గా తీసుకుని గెలుపుకు ప్రయత్నం చేయాలని,అలాగే గెలిచిన క్రీడాకారులు మరింత ముందుకు వెళ్లాలని ఆయన ఆకాంక్షించారు.అనంతరం ప్రథమ బహుమతి సాధించిన వల్లెంకుంట,రెండో బహుమతి సాధించిన కిషన్‌రావుపల్లి క్రీడాకారులకు బహుమతులు అందజేశారు.

# ఇండియా బుక్ ఆఫ్ రికార్డులో తండ్రికొడుకులకు చోటు




**పెద్దపల్లి,సెప్టెంబర్30(ప్రజా స్వరం):**

పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం సెంటనరీ కాలనీ కి చెందిన మౌంటైనేర్ మాస్టర్ లెంకలా వివేకానంద రెడ్డి మరియు వారి తండ్రి ఇంటర్నేషనల్ మౌంటినీర్ గిన్నిస్ వరల్డ్ రికార్డ్ హోల్డర్ లెంకల మహిపాల్ రెడ్డి వీరిద్దరూ కలిసి యూరప్ ఖండంలోనే అత్యంత ఎత్తైన శిఖరం అయినటువంటి మౌంట్ ఎల్బ్రో స్ (5642 మీటర్స్)అనే పర్వతాన్ని ఆగస్టు 3న అధిరోహించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మత్తు పదార్థాల పట్ల అవగాహన కలిపించే "సే నో టూ డ్రగ్స్" అనే బ్యానర్ ని పర్వతంపై ప్రదర్శించడం జరిగింది.కాగా తెలంగాణ నుండి పర్వతాన్ని అధిరోహించిన మొట్టమొదటి తండ్రి కొడుకులుగా ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ లో చోటు సాధించారు.ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష చేతుల మీదుగా ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్ ను తీసుకోవడం జరిగింది .ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇలాంటి ఎన్నో పర్వతాలు అధిరోహించి జిల్లాకు మరియు రాష్ట్రానికి పేరు తీసుకురావాలని కలెక్టర్ కోరారు.కాగా ఈ సందర్భంగా మాస్టర్ వివేకానంద రెడ్డి మాట్లాడుతూ కలెక్టర్ ఇచ్చిన ప్రోత్సాహంతో మరిన్ని విజయాలు సాధిస్తానని తెలిపారు.ఈ విజయాన్ని పెద్దపెల్లి జిల్లా మార్కెటింగ్ ఆఫీసర్ ప్రవీణ్ రెడ్డితో పాటు పలువురు అధికారులు అభినందించారు.

# త్రిశక్తి పీఠం ఆశీస్సులు అందరిపై ఉండాలే

- గౌరీదేవి అంటేనే అనేక రూపాలకు నిర్ణయకర్త
- మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

**మంథని/ పెద్దపల్లి, (ప్రజా స్వరం) :**



త్రిశక్తి పీఠం అమ్మవార్ల ఆశీస్సులు ఈ ప్రాంత ప్రజలపై ఉండాలని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ కోరుకున్నారు.మల్హర్ మండలం వల్లెంకుంట గ్రామంలో కొలువైన జంబూ ద్వీప శక్తి పీఠపాలిత త్రిశక్తి పీఠ దేవస్థానంను మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్‌తో కలిసి ఆయన దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ మారుమూల ప్రాంతమైన వల్లెంకుంటలో అనేక ఏండ్లుగా త్రిశక్తి పీఠాన్ని ఏర్పాటు చేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ ఈ ప్రాంత ప్రజలకు అనేక సేవలు అందిస్తున్నారని అన్నారు.నవరాత్రోత్సవ సందర్బంగా భవానీ దీక్షలు చేపట్టడం అనవాయితీగా వస్తోందని,అయితే గౌరీమాతను పూజించడం మన తెలంగాణ ప్రాంతంలో గొప్ప సంప్రదాయమన్నారు. గౌరీ మాత అంటేనే అనేక రూపాలకు నిర్ణయకర్త అని,అలాంటి దేవతల శక్తి పీఠం గొప్పగా నిర్వహిస్తున్నారని తెలిసి తాము వచ్చి దర్శించుకున్నామని,దర్శనం తర్వాత గొప్ప అనుభూతి కలిగిందని ఆయన తెలిపారు.అనంతరం మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ మాట్లాడుతూ జంబూద్వీప శక్తి పీఠం ద్వారా అర్చకులు సతీష్ గొప్పగా కార్యక్రమాలను నిర్వహిస్తూ అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకునే అవకాశం కల్పించారని అన్నారు. ప్రజలకు దేవుడికి అనుసంధాన కర్తగా ఉంటూ గొప్ప ఫలితాలు వచ్చేలా పూజలు నిర్వహించాలని ఆయన ఆకాంక్షించారు.దుర్గామాత తొమ్మిది రోజుల ఉపవాస దీక్షను చేపట్టిన మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ శక్తిపీఠం గురించి తెలుసుకుని అమ్మవార్లను దర్శించుకునేందుకు రావడం సంతోషంగా ఉందన్నారు.శక్తిపీఠం కృపాకటాక్షాలు ఈ ప్రాంత ప్రజలపై ఎల్లప్పుడు ఉండాలని ఆయన ఈ సందర్బంగా వేడుకుంటున్నట్లు తెలిపారు.



# దుర్గమాతకు బీజేపీ నేతల పూజలు



**గజ్వేల్, (ప్రజాస్వరం ) :**

బీజేపీ యువ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు గణేష్ కుందే , బీజేవైఎం రాష్ట్ర నాయకులు చిత్తరంజన్ రెడ్డి లు చిన్నకిష్టాపూర్ గ్రామం లో దుర్గ మాత మండపం వద్ద అమ్మ వారి దర్శనం చేసుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమం లో దుర్గ మాత ఉత్సవ కమిటీ సభ్యులు మరియు బీజేపీ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు అనుముల సంపత్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు గౌరారం కృష్ణ సీనియర్ నాయకులు పోచమైన స్వామి, సదానంద్ గౌడ్, రమేష్,శ్రవణ్, నర్సింలు, గ్రామ నాయకులు యాదగిరి , పరుశరామ్ , సత్తయ్య , ఆనంద్, సాయి, హరీష్,గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



# సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం

**దౌల్తాబాద్, సెప్టెంబర్ 30 (ప్రజాస్వరం) :**

ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం లాంటిదని బీఆర్ఎస్ నాయకులు పంజా స్వామి అన్నారు. మంగళవారం గాజులపల్లి గ్రామంలో జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్బంగా గాజులపల్లి గ్రామానికి చెందిన అల్వాల పోచయ్యకు రూ.16,500, బోయిని నాగులకు రూ.45,000, బొల్లి లచ్చయ్యకు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన చెక్కులను ఆయన చేతుల మీదుగా అందజేశారు. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న కుటుంబాలకు సీఎం సహాయ నిధి నిజమైన ఆశా కిరణంలా నిలుస్తోందని ఆయన పేర్కొన్నారు. పేద ప్రజల సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ తీసుకొస్తున్న సంక్షేమ పథకాలు అందరికీ అండగా నిలుస్తున్నాయని పంజా స్వామి వివరించారు. గ్రామంలోని బాధిత కుటుంబాలు చెక్కులు అందుకోవడంతో ఆనందం వ్యక్తం చేసి ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దాసరి చంద్రం భాస్కర్ బిక్షపతి చాంద్ పాషా నాగరాజు సాయికుమార్ కనకయ్య రాజు నరసయ్య చంద్రం ఆనంద్ బషీరుద్దీన్ పోచయ్య తోపాటు తదితరులు పాల్గొన్నారు

# నల్ల సామేలు పార్థివదేహానికి మాజీ ఎమ్మెల్యే నివాళులు



**మిర్యాలగూడ, సెప్టెంబర్ 30 ( ప్రజా స్వరం) :**

పట్టణంలోని గాంధీనగర్ కు చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకుడు, నల్ల సామేల్ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ, హైదరాబాదులోని నిమ్స్ ఆస్పత్రి నందు చికిత్స పొందుతూ, మంగళవారం ఉదయం స్వర్గస్తులైనారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు వారి పార్థివదేహాన్ని సందర్శించి, నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి, సామేలు మృతి పట్ల ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. తక్షణ ఆర్థిక సహాయం కింద రూ.25 వేలు కుటుంబ సభ్యులకు అందజేశారు.

# గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలి

## మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు

**మిర్యాలగూడ సెప్టెంబర్30(ప్రజా స్వరం) :**



స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో మిర్యాలగూడ బీఆర్ఎస్ కార్యాలయంలో దామరచర్ల, వేములపల్లి మండల విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహించారు.మిర్యాలగూడ నియోజకవర్గ కేంద్రంలో స్థానిక రెడ్డి కాలనీలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయములో దామరచర్ల మండల పార్టీ కమిటి ఆధ్వర్యములో విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశము నిర్వహించారు .ఈ సమావేశానికి మిర్యాలగూడ మాజీ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు దామరచర్ల మండల,గ్రామ కమిటి కార్యకర్తలనుద్దేశించి ప్రసంగిస్తూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో మన బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని,విభేదాలను పక్కన పెట్టి సర్పంచ్,ఎంపీటీసీ,జెడ్పీసిటీసి ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు ఘన విజయం సాధించేలా ప్రతి కార్యకర్త కృషి చేయాలనీ తెలిపారు. ఇందుకోసం కార్యకర్తలంతా సమష్టిగా ముందుకెళ్లాల్సిన అవసరముందని స్థానిక సంస్థల ఎన్నికలను నాయకులు,కార్యకర్తలు ఆషామాషీగా తీసుకోవద్దని,రాత్రిబవంళ్లు కష్టపడి పనిచేస్తేనే మన లక్ష్యాన్ని చేరుకుంటామన్నారు,స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలవాల్సిన అవసరం ఎంతైనా ఉందని,మన పార్టీ గెలువకుండా కార్యకర్తలను ఇబ్బంది పెట్టడానికి కాంగ్రెస్ పార్టీ ఇబ్బందులకు గురిచేసే అవకాశమున్నదని పేర్కొన్నారు.మనమంతా ధైర్యంగా ముందుకెళ్లి సర్పంచ్,ఎంపీటీసీ, జడ్పీటీసీ,ఎంపీపీ స్థానాలను కైవసం చేసుకోవల్సిన అవసరం ఉందని తెలిపారు.సర్పంచ్,ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో పార్టీ కోసం కష్టపడి పనిచేసే వారిని స్థానిక సంస్థల ఎన్నికల్లో నిలబెట్టాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని,కాంగ్రెస్ పార్టీని గెలిపించి తప్పుచేశామని ప్రజలు పశ్చాత్తాపపడుతున్నారని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై అన్ని వర్గాల ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారన్నారు.అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన ఏ ఒక్క హామీనీ సక్రమంగా అమలు చేయలేదని తెలిపారు.ముఖ్యంగా రైతులు యూరియా కోసం అల్లాడుతున్నారని ఒక్క యూరియా బస్తా కోసం రోజుల తరబడి సహకార సంఘాల ఎదుట నిలబడుతున్నారని పేర్కొన్నారు. పింఛన్లు పెంచలేదని, రుణమాఫీ చేయలేదన్నారు.వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని, ఈ అవకాశాన్ని మనం అందిపుచ్చుకోవాలని పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు కావస్తున్నప్పటికీ స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించే ధైర్యం లేదన్నారు. కోర్టు ఆదేశాలతోనే ఎన్నికల నిర్వహణకు ముందుకొచ్చిందని,ఈ ఎన్నికల్లో కూడా ఆ పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని స్పష్టం చేశారు.ముఖ్యంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి గెలుపు కోసం ప్రతి నాయకుడు, కార్యకర్త కలిసికట్టుగా ముందుకెళ్లాల్సిన అవసరం ఉందని, పంతాలకు వెళ్లకుండా పార్టీని గెలిపించేందుకు కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు అన్నారు.కార్యక్రమములో వేములపల్లి తదితరులు పాల్గొన్నారు

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY PURAM MAHESHWAR PRINTED AT HARI HARA ART PRINTERS, H.NO. 6-185, TOOPRAN, DIST. MEDAK, TELANGANA-502336. AND PUBLISHED AT H.NO. 4-50/18, KALLAKAL, VILL-KALLAKAL,(PO), KALLAKAL, (M) MANOHARABAD, DIST, MEDAK, TELANGANA-502336,
EDITOR : PURAM MAHESHWAR. RNI NO : TELTEL/2006/17154, CELL : 8008609999